

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 314 | పేజీలు - 08 | వెల - 05/- | బుధవారం 11-11-2026



రూ.86 వేల కోట్ల పెట్టుబడులపై రాష్ట్రం దృష్టి

- విశాఖలో నవంబర్ 12, 13 తేదీల్లో సీఐఐ సమ్మిట్
- సదస్సును ప్రారంభించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- హాజరుకానున్న విదేశీ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు
- కేంద్ర మంత్రులు, సీఈవోలతో సీఎం చంద్రబాబు భేటీలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న స్పేస్ స్టార్టప్‌లు



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో విశాఖపట్నంలో జరగనున్న 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్--2026 కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ముందుగానే విశాఖకు చేరుకుంటున్నారు. నవంబర్ 12, 13వ తేదీల్లో జరగనున్న




ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు ప్రారంభానికి ముందే అంతర్జాతీయ ప్రతినిధులు, వివిధ దేశాల మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలతో సీఎం వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. పెట్టుబడుల సమీకరణలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, రాష్ట్రంలో ఉన్న అనుకూలతలు, పారిశ్రామిక విధానాలను అంతర్జాతీయ వేదికపై బలంగా వినిపించేందుకు ముఖ్యమంత్రి ముందస్తుగానే రంగంలోకి దిగుతున్నారు. ముఖ్యమంత్రి తన షెడ్యూల్‌లో భాగంగా బుధవారం ఉదయం అమరావతిలో సింగపూర్ మంత్రి గాన్ సియో హువాంగ్‌తో సమావేశమవుతారు. అనంతరం నేరుగా విశాఖపట్నం చేరుకుని వరుస భేటీల్లో పాల్గొంటారు. ప్రపంచ మేధోసంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీవో) డైరెక్టర్ జనరల్ డాక్టర్ డారెన్ టాంగ్, జపాన్ రాయబారి కీచి ఒనో, యూఏఈ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీలతో పాటు రెన్యూ పవర్ సంస్థ సీఈవో సుమంత్ సిన్హాతో సీఎం ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. బుధవారం సాయంత్రం పలు బహుళజాతి సంస్థల సీఈవోలతో భేటీ అయ్యాక, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్వాగత విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

మిగతా 2లో

క్లింటన్ తీరుపై సోనియా సంచలన వ్యాఖ్యలు

- ఆత్మకథలో సోనియా గాంధీ సంచలన వివరాలు
- 2000వ సంవత్సరంలో భారత పర్యటనకు వచ్చిన బిల్ క్లింటన్
- అధికారిక విందు ఏర్పాటు చేసిన అప్పటి ప్రధాని వాజ్ పేయి
- తన ఆత్మకథలో క్లింటన్ తీరును వివరించిన సోనియా



కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో కుటుంబ, వ్యక్తిగత, అంతర్జాతీయ అంశాలపై ఎన్నో కీలక విషయాలను పంచుకున్నారు. 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనకు సంబంధించిన పలు ఆసక్తికర జ్ఞాపకాలను కూడా సోనియా గాంధీ పుస్తకంలో ప్రస్తావించారు. అప్పట్లో ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఏర్పాటు చేసిన అధికారిక విందులో క్లింటన్ ప్రవర్తనను ఆమె గమనించిన తీరును వివరించారు.

మిగతాది 2లో

నక్సల్ రహిత భారత్ తర్వాత ఇదే మన ప్రధాన లక్ష్యం

- 2028 డిసెంబర్ 31 నాటికి డ్రగ్స్ రహిత గుజరాత్ లక్ష్యమన్న అమిత్ షా
- దేశవ్యాప్తంగా 2029 నాటికి డ్రగ్ ఫ్రీ ఇండియా సాధన
- డ్రగ్స్ సమాచారం కోసం డిసెంబర్ 1 నుంచి హెల్ప్‌లైన్ 1033
- అహ్మదాబాద్‌లో రూ.1,400 కోట్ల పనులను ప్రారంభించిన అమిత్ షా
- మాదకద్రవ్యాల నిరోధానికి ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి

2028 డిసెంబర్ 31 నాటికి గుజరాత్‌ను పూర్తిగా మాదకద్రవ్యాల రహిత (డ్రగ్ ఫ్రీ) రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' సాధనకు 2029



2

కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

- సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలి
- ఏపీతో వివాదాలపై ఆధారాలు సమర్పించాలి
- డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పనులు వేగవంతం చేయాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 10: కృష్ణా జలాల పంపిణీలో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించేందుకు సుప్రీంకోర్టులో సమర్థంగా వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి



2

తుఫాన్ నష్టాల నమోదును వేగవంతం చేయాలి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులి
- ఆర్నాబ్, మురసు తుఫానులతో 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలకు నష్టం
- 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం..
- వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, నవంబర్ 10:ఐ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన ఆర్నాబ్, మురసు తుఫానుల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటలకు జరిగిన నష్టాలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఉదయం ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లో 10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో (30.05%) పంటనష్టం నమోదైందని, 5,23,136 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు.

మిగతాది 2లో



2

కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో జగన్ పిటిషన్

- పులివెందుల కేసును క్వాష్ చేయాలంటూ ఏపీ హైకోర్టులో జగన్ పిటిషన్
- స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున ధర్నా చేసినందుకు నమోదైన కేసు
- జగన్, అవినాశ్ రెడ్డి సహా సుమారు 70 మందిపై కోడ్ ఉల్లంఘన ఆరోపణలు

వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

- ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా
- సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
- వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం



హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు.

మిగతాది 2లో

భారత్--ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై చర్చ

- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ

ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు

మిగతాది 2లో



ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల..

- ఏపీలో గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల
- గతంలో ప్రకటించిన 686 పోస్టులను 720కి పైగా పెంచిన ఏపీపీఎస్సీ
- డిసెంబర్ 11 వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ
- 2027 ఫిబ్రవరి 21న గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ
- ఏదైనా డిగ్రీ అర్హతతో దరఖాస్తు చేసుకునే అవకాశం

మిగతాది 2లో

తుఫాన్ నష్టాల నమోదును వేగవంతం చేయాలి

10,90,933 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 3,27,843 హెక్టార్లలో (30.05%) పంటనష్టం నమోదైందని, 5,23,136 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 9,78,091 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.2,392.84 కోట్ల ఆర్థిక నష్టం వాటిల్లిందని అంచనా వేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలో 99.19 శాతం సాగు విస్తీర్ణం దెబ్బతినగా, 94,808 మంది రైతులకు సంబంధించి రూ.348.88 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందన్నారు, వాణ=ఖీ కింద రూ.815.57 కోట్లు, చీణ=ఖీ కింద రూ.714.96 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు. మురసు తుఫాను ప్రభావంతో 9 జిల్లాల్లో 5,62,445 హెక్టార్ల సాగు విస్తీర్ణానికి గాను 1,33,351 హెక్టార్లలో (23.71%) పంటలు దెబ్బతిన్నాయని, 1,86,269 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. 3,38,302 టన్నుల ఉత్పత్తి నష్టంతో రూ.816.53 కోట్ల ఆర్థిక నష్టం నమోదైందని అంచనా వేసినట్లు తెలిపారు. వాణ=ఖీ కింద రూ.321.64 కోట్లు, చీణ=ఖీ కింద రూ.266.67 కోట్లను అంచనా వేసినట్లు తెలిపారు. ఆర్నాబ్ తుఫాను ప్రభావంతో 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,310 గ్రామాల్లో 23,211.48 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 58,990 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు వివరించారు. ఇప్పటివరకు 58,630 మంది రైతులకు సంబంధించిన 23,035.08 హెక్టార్లలో (99.24%) ఎన్యూమరేషన్ పూర్తయిందని, రాష్ట్రస్థాయి నివేదిక ప్రకారం మరో 176.40 హెక్టార్లలో 360 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని తెలిపారు. మొత్తం 15 జిల్లాల్లో 14 జిల్లాలు నూరు శాతం ఎన్యూమరేషన్ పూర్తిచేయగా, కృష్ణా జిల్లాలో 86.67 శాతం పూర్తయిందన్నారు. మురసు తుఫాను ప్రభావంతో 8 జిల్లాల్లోని 106 మండలాలు, 530 గ్రామాల్లో 6,748.52 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతినగా, 12,586 మంది రైతులు ప్రభావితమయ్యారని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 3,392 మంది రైతులకు సంబంధించిన 2,211.73 హెక్టార్లలో (32.77%) మాత్రమే ఎన్యూమరేషన్ పూర్తయిందని, ఇంకా 4,536.79 హెక్టార్లలో 9,194 మంది రైతుల నమోదు పెండింగ్‌లో ఉందని వివరించారు. రెండు తుఫానుల వల్ల జరిగిన నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఇంకా నమోదు చేయాల్సిన పంటల విస్తీర్ణం, రైతుల సంఖ్యను జిల్లాలవారీగా గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎన్యూమరేషన్‌ను త్వరితగతిన పూర్తిచేసి, అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

క్లింటన్ తీరుపై సోనియా సంచలన వ్యాఖ్యలు

వాజ్‌పేయి ఏర్పాటు చేసిన అధికారిక విందులో క్లింటన్ ప్రవర్తనను ఆమె గమనించిన తీరును వివరించారు. అప్పటికే మోనికా లెవిన్స్కీ వివాదం సద్దుమణిగినప్పటికీ, 'పాత అలవాట్లు అంత త్వరగా పోవు' అన్నట్లుగా విందులో ఉన్న ఆకర్షణీయమైన మహిళలను క్లింటన్ చాటుగా గమనిస్తూ ఉండటాన్ని తాను చూశానని ఆమె రాశారు. అలాగే కశ్మీర్ అంశాన్ని క్లింటన్ ఒక ప్రమాదకరమైన 'న్యూక్లియర్ ఫ్లాష్‌పాయింట్'గా అభివర్ణించారని తెలిపారు.

వీరితో పాటు 2008లో ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ భారత్ పర్యటన, ఆ తర్వాత ఆయన కార్లా బ్రూనీతో కలిసి వచ్చిన సందర్భాలను, బ్రిటన్ ప్రిన్సెస్ డయానాతో తనకు గల పరిచయాన్ని కూడా సోనియా ఈ పుస్తకంలో విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా 1992లో భారత్ వచ్చినప్పుడు డయానాలోని విషాదం, తన తల్లితో డయానా ఇటాలియన్‌లో మాట్లాడిన తీరు, లండన్‌లోని ఓ హెయిర్ డ్రెస్సర్ వద్ద డయానాను అనుకోకుండా కలిసినప్పుడు జరిగిన చిన్నపాటి సంభాషణలను సోనియా గాంధీ తన ఆత్మకథలో నెమరువేసుకున్నారు. ముఖ్యంగా తన తోడికోడలు, ప్రస్తుత బీజేపీ నాయకురాలు మేనకా గాంధీతో ఉన్న సంబంధాలు, కాలక్రమంలో అవి ఎలా క్షీణించాయనే విషయాన్ని ఆమె వివరంగా ప్రస్తావించారు.

1973 చివరి నాటికి సంజయ్ గాంధీ ద్వారా మేనక కుటుంబానికి పరిచయమయ్యారని, అప్పట్లో ఆమె ఎంతో ఉత్సాహవంతురాలైన చురుకైన అమ్మాయి అని సోనియా పేర్కొన్నారు. ఏడాది తిరిగేసరికి 18 ఏళ్ల వయసులో మేనక, సంజయ్ వివాహం జరిగిందని, తొలినాళ్లలో మేనక రాక ఇంట్లో ఎంతో ఆహ్లాదకరమైన మార్పు తెచ్చిందని గుర్తుచేసుకున్నారు. ప్రియాంకా గాంధీ తరచూ తన పిన్ని గదికి వెళ్లి ఆమె చెప్పే కథలను ఎంతో ఆసక్తిగా వినేవారని తెలిపారు.

అయితే క్రమంగా ఇంట్లోని పరిస్థితులు మారడం ప్రారంభించాయని సోనియా వివరించారు. ఇంట్లోని సిబ్బంది తనను 'బహురాణి' అని, మేనకను 'ఛోటీ బహు' అని పిలిచేవారని, అత్తగారు ఇందిరా గాంధీ ఇద్దరినీ సమానంగా చూసినప్పటికీ, మేనక ఆ సంబోధనలను తనను కించపరిచేలా ఉన్నట్లు భావించేవారని తెలిపారు. సంజయ్, మేనకల మధ్య మనస్పర్థలు క్రమంగా తీవ్రస్థాయికి చేరి, నాలుగు గోడల దాటి బయటకు వచ్చేవని రాశారు. కోపం వచ్చినప్పుడు మేనక ఇందిరా గాంధీ సమక్షంలోనే ఇంట్లో మాట్లాడకూడని అసభ్య పదజాలాన్ని ఉపయోగించేవారని, అది తమకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించేదని పేర్కొన్నారు.

1977 ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇందిరా గాంధీ, సంజయ్ గాంధీ ఓటమి పాలైన నేపథ్యంలో మేనక ప్రభావం వల్ల రాజీవ్, సంజయ్ సోదరుల మధ్య దూరం పెరిగిందని సోనియా వివరించారు. సంజయ్ మొండితనం, తొందరపాటు నిర్ణయాలే ఆ ఘోర పరాజయానికి కారణమని రాజీవ్ ఆగ్రహం వ్యక్తం చేయగా, మేనక జోక్యం చేసుకోవడంతో కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయన్నారు.

1980 జూన్ 23న విమాన ప్రమాదంలో సంజయ్ గాంధీ మరణించిన తర్వాత పరిస్థితులు మరింత విషమించాయి. కేవలం 23 ఏళ్ల వయసు ఉన్న మేనకకు అప్పుడే క్రియాశీల రాజకీయ బాధ్యతలు అప్పగించడం తొందరపాటు అవుతుందని, పైగా మూడు నెలల పసికందు ఉన్నందున ఓపిక పట్టాలని ఇందిరా గాంధీ భావించారు. కానీ 1981 మార్చిలో ఆరెస్సెస్, రాజకీయ ప్రత్యర్థులకు చెందిన వసుంధర రాజే ఇంట్లో వరుణ్ గాంధీ మొదటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం వివాదానికి దారితీసింది. ఆ తర్వాత ఇందిరా గాంధీ లండన్ పర్యటనలో ఉండగానే మేనక తన సామాన్లు సర్దుకుని, ఇందిరపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయారని సోనియా పేర్కొన్నారు.

తొలి బిడ్డ మరణం.. గుండె పగిలిన విషాదం

తోడికోడలితో విభేదాల అంశాన్ని ప్రస్తావించిన అనంతరం, తన వైవాహిక జీవితంలో ఎదురైన అత్యంత తీవ్రమైన వ్యక్తిగత విషాదాన్ని సోనియా గాంధీ గుర్తుచేసుకున్నారు. రాహుల్ గాంధీ పుట్టడానికి ఏడాది ముందు, అంటే 1969 జనవరి 18న నెలలు నిండకుండానే తమకు తొలి సంతానంగా పండంటి మగబిడ్డ జన్మించాడని తెలిపారు. నల్లటి జుట్టు, సన్నటి వేళ్లతో ఎంతో అందంగా కనిపించిన ఆ బిడ్డను చూసి తాము ఎంతగానో మురిసిపోయామని, అయితే ఆ ఆనందం కొన్ని గంటలకే ఆవిరైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంక్యుబేటర్‌లో ఉన్న ఆ చిన్నారి హఠాత్తుగా కన్నుమూశాడన్న వార్త తమను తీవ్ర దిగ్భ్రాంతికి, శోకసంద్రానికి గురిచేసిందని పేర్కొన్నారు. ఆ వార్త వినగానే తాను, రాజీవ్ గాంధీ తట్టుకోలేక కన్నీరుమున్నీరయ్యామని, అప్పటికే ప్రధానిగా అధికారిక పర్యటనల్లో ఉన్న ఇందిరా గాంధీ వెంటనే పర్యటనలను రద్దు చేసుకుని ఆసుపత్రికి చేరుకున్నారని తెలిపారు. కళ్లు వాచిపోయి, ఎర్రబడిన స్థితిలో ఇందిర తమను హత్తుకుని ఓదార్చారని రాశారు. ఆ సమయంలో సంప్రదాయం ప్రకారం బిడ్డ భౌతికకాయాన్ని నదిలో కలపడానికి తాను అంగీకరించలేదని, దీంతో దక్షిణ ఢిల్లీలోని మెహ్రౌలీలో ఉన్న ఫిరోజ్ గాంధీ వ్యవసాయ క్షేత్రంలో బొగన్‌విల్లా పూల చెట్టు కింద ఖననం చేశామని వెల్లడించారు. చాలా కాలం పాటు తాము అక్కడికి వెళ్లిన ప్రతిసారీ ఆ చెట్టు వద్ద ఒక పువ్వును ఉంచి నివాళులర్పించేవారమని ఆమె గుర్తుచేసుకున్నారు.

ఏపీపీఎస్సీ గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల..

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (APPSC) గ్రూప్-2 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను అధికారికంగా విడుదల చేసింది. రాష్ట్రంలో ఉద్యోగార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ నోటిఫికేషన్‌లో ఖాళీల సంఖ్య పెరగడం విశేషం. గతంలో వెలువడిన సంక్షిప్త ప్రకటనలో 686 పోస్టులను పేర్కొనగా, తాజా నివేదికల ప్రకారం ఈ ఖాళీల సంఖ్య 720కి చేరింది. వీటిలో 471 ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 249 నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయి.

ఈ నోటిఫికేషన్‌లో కీలకమైన పలు కీలక శాఖల్లోని ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. వీటిలో ప్రధానంగా 203 డిప్యూటీ తహసీల్దార్ పోస్టులు, 176 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (ఎంఎ.పీఓఆ) పోస్టులు ఉన్నాయి. అలాగే 91 సీనియర్ అకౌంటెంట్, 80 అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఆూూా) పోస్టులతో పాటు జూనియర్ అకౌంటెంట్, జీఎస్టీ ఆఫీసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి ఇతర ముఖ్యమైన పోస్టులు కూడా ఉన్నాయి.

విద్యార్హతలు మరియు ఎంపిక విధానం:

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ (గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే కొన్ని నిర్దిష్ట పోస్టులకు ప్రత్యేక విద్యార్హతలు లేదా నిబంధనలు వర్తిస్తాయి. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా తొలుత స్క్రీనింగ్ టెస్ట్ (ప్రిలిమ్స్) నిర్వహిస్తారు. అందులో అర్హత సాధించిన వారికి మెయిన్స్ పరీక్ష ఉంటుంది. ఆ తర్వాత పోస్టుల స్వభావాన్ని బట్టి కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (జూ), చివరగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక పూర్తి చేస్తారు. ముఖ్యమైన తేదీలు: ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీగా 2026 డిసెంబర్ 11 రాత్రి 11:59 గంటల వరకు గడువు నిర్ణయించారు. అనంతరం అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్‌ను 2027 ఫిబ్రవరి 21న ఆఫ్‌లైన్ (OMR) పద్ధతిలో నిర్వహించనున్నట్లు సమాచారం. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. పోస్టుల వారీగా ఖాళీల వివరాలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, పే-స్కేల్స్, పరీక్షా సిలబస్ మరియు ఇతర పూర్తి మార్గదర్శకాల కోసం ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ (psc.ap.gov.in) లోని సమగ్ర నోటిఫికేషన్‌ను పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయమైన వాటా సాధించాలి

ఈ నెల 18వ తేదీ తర్వాత సుప్రీంకోర్టులో కేసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



డిండి, అచ్చంపేట పనులు వేగవంతం చేయాలి

డిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఇంజినీర్లను ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రకారం ఏదుల నుంచి డిండి, అచ్చంపేట పథకాలకు నీటిని అందించాలని స్పష్టం చేశారు.



విచారణకు రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి న్యాయ నిపుణులతో చర్చించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, నీటిపారుదల సలహాదారు, నీటిపారుదల శాఖ

ఈ రెండు పథకాలకు అవసరమైన 0.6 టీఎంసీల నీటిని నార్లపూర్ నుంచి ఏదుల వరకు తరలించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. ఎక్కడ సొరంగం, ఎక్కడ కాలువ అవసరమో గుర్తించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

కాళేశ్వరం అదనపు టీఎంసీపై తొందర వద్దు

కాళేశ్వరం అదనపు టీఎంసీ పనుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ప్రస్తుతం ఉన్న రెండు టీఎంసీల నీటినే తరలించలేని పరిస్థితి ఉన్నందున అదనపు టీఎంసీ పనుల విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ముందుగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలించి, ఆ తర్వాత భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు.

అన్ని అనుమతులు పొందాలి

కేంద్ర జల సంఘం నుంచి అవసరమైన అన్ని అనుమతులు పొందడంతో పాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. న్యాయపరమైన అంశాలు, అనుమతులు, భూసేకరణ తదితర అంశాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.

భారత్--ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి)

గత 12 ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్‌స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు: కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

నక్సల్ రహిత భారత్ తర్వాత ఇదే మన ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 'డ్రగ్ ఫ్రీ ఇండియా' సాధనకు 2029 డిసెంబర్ 31ని గడువుగా నిర్ణయించామని, అయితే ప్రధాని నరేంద్ర మోదీ, తానూ గుజరాత్‌కు చెందిన వారం కావడంతో రాష్ట్రం ఏడాది ముందే ఈ లక్ష్యాన్ని అందుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అహ్మదాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో సుమారు రూ.1,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులను అమిత్ షా ప్రారంభించారు. వీటిలో ఇస్కాన్-సనంద్ ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు పలు గృహ నిర్మాణ ప్రాజెక్టులు ఉన్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చిన తర్వాత తదుపరి ప్రధాన లక్ష్యం డ్రగ్స్ రహిత భారత్‌ను నిర్మించడమేనని అన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం డిసెంబర్ 1 నుంచి '1033' టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలు డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణమే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చే నిధులు ఉగ్రవాద కార్యకలాపాలకు చేరుతున్నాయని హెచ్చరించారు. డ్రగ్స్ మహమ్మారిని అంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అమిత్ షా పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనను ఉపాధ్యాయులు నిశితంగా గమనించాలని సూచించారు. బాధితులకు చికిత్స అందించేందుకు డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వారి వివరాలు కూడా బయటకు రానివ్వమని ఆయన స్పష్టం చేశారు.

కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో జగన్ పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. పులివెందులలో తనపై నమోదైన క్రిమినల్ కేసును రద్దు చేయాలని (క్వాష్) కోరుతూ ఆయన న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ రోజున పులివెందుల మున్సిపల్ కార్యాలయం ఎదుట జగన్ నిరసన వ్యక్తం చేశారు. వైసీపీ పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి అనుమతించకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలతో ఆయన అక్కడ ధర్నా చేపట్టారు. అయితే, ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లో ఉన్న సమయంలో అనుమతి లేకుండా ఆందోళన నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో జగన్‌తో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, సుమారు 70 మందిపై నిబంధనల ఉల్లంఘన కింద అభియోగాలు మోపారు. రాజకీయ కారణాలతోనే ఈ కేసు నమోదు చేశారని, అందువల్ల దీనిని కొట్టివేయాలని జగన్ తన పిటిషన్‌లో కోరారు. మరోవైపు, వైసీపీకి చెందిన పలువురు ఎమ్మెల్సీలు కూడా హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కార్యాలయం వద్ద నిరసన తెలిపినందుకు గాను ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, మురుగుడు హనుమంతరావు, రుహుల్లాలపై సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తమపై పెట్టిన కేసును కూడా కొట్టివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. జగన్ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్సీల పిటిషన్లపై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనుంది.

రూ.86 వేల కోట్ల పెట్టుబడులపై రాష్ట్రం దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంగణంలో నవంబర్ 12వ తేదీ ఉదయం 10.30 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ 31వ భాగస్వామ్య సదస్సును అధికారికంగా ప్రారంభించనున్నారు. గతంలో నిర్వహించిన సదస్సులకు భిన్నంగా ఈసారి సదస్సు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఐదు ప్రాంతీయ సదస్సుల ద్వారా సుమారు రూ.86 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, ఈ ప్రధాన సమ్మిట్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు సింగపూర్, యూఏఈ, జపాన్, రష్యా, స్లోవేకియా, గ్వాటెమాల తదితర దేశాల మంత్రులు, రాయబారులు, దౌత్యవేత్తలు తరలివస్తున్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో కియా మోటార్స్, రెన్యూ, మాండెలెజ్ ఇండియా, సెయింట్ గోబెయిన్, నాల్కో, లెవిస్టా వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆటోమొబైల్, పునరుత్పాదక ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, నిర్మాణ రంగం, తయారీ, సాంకేతిక రంగాలలో పెట్టుబడులపై విస్తృత చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా అంతరిక్ష సాంకేతికత, తయారీ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో ఉంచేందుకు హాథోర్ రాకెట్స్, అగ్నికుల్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్, స్కైరూట్ వంటి ప్రముఖ భారతీయ స్పేస్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. జపాన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన అంతర్జాతీయ వ్యూహాత్మక విభాగం చైర్మన్‌తోనూ సీఎం చర్చలు జరపనున్నారు. సదస్సులో భాగంగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు విశాఖ నోవోటెల్ వేదికగా 'ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్--2026' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సీఎం హాజరై మహిళల ఆర్థిక సాధికారత, వ్యాపార రంగంలో మహిళలకు అందించే తోడ్పాటుపై మాట్లాడనున్నారు. మరోవైపు, సదస్సుకు విచ్చేస్తున్న కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, చిరాగ్ పాశ్వాన్, ప్రహ్లాద్ జోషి, సర్బానంద సోనోవాల్‌లతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమవుతారు. రాష్ట్రంలో పారిశ్రామిక మౌలిక వసతుల విస్తరణకు కేంద్రం నుంచి అందాల్సిన సహకారం, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ఉత్పత్తులకు కల్పించాల్సిన వెసులుబాట్లపై కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. ఈ విధంగా సదస్సు ప్రారంభానికి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన ముందస్తు మంతనాలు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను తెచ్చిపెడతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

ఓంకారం హుండీ లెక్కింపు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 10: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న శ్రీ ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానములో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది.ఓంకార క్షేత్రము దేవస్థానమునకు సంబంధించి శాశ్వత హుండీలను ఏ కోడూరు గ్రూపు దేవస్థానముల ఈవో ఎస్ మోహన్ ఆధ్వర్యంలో తెరచి లెక్కించగా, ఎనిమిది నెలలకు గాను రెండు లక్షల 48 వేల 252 ఆదాయము వచ్చినది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో దేవస్థానం చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఈఓ ఏ నాగప్రసాద్ ధర్మకర్తల మండలి సభ్యులు ,అర్చకులు, సేవా కమిటీ వారు భక్తులు పాల్గొన్నారు

బొమ్మలసత్రం లో వున్న ట్రైబెల్ బాయ్స్ హాస్టల్ వార్డన్

వెంకటేశ్వరమ్మ ను విధుల నుండి తొలగించాలి.

-విద్యార్థి యువజన సంఘాల నాయకులు డిమాండ్.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక బొమ్మ సత్రంలో ఉన్న ట్రైబెల్



బాయ్స్ హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరామ్మను విధుల నుండి తొలగించాలని రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు మరియు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న, సీనియర్ విద్యార్థి నాయకుడు పూల వెంకట్ మాట్లాడుతూ స్థానిక నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ఎస్టీ బాలుర కాలేజీ హాస్టల్ నందు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించవలసిన పోషక ఆహార పదార్థాలు సక్రమంగా అందించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరమ్మ విధులు నిర్వహిస్తూ విద్యార్థులు ఇదేమిటని ప్రశ్నిస్తే వారిని దుర్భాషలాడుతుందన్నారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న హాస్టల్ వార్డెన్ వెంకటేశ్వరమ్మను విధుల నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థి యువజన ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

అటవీ శాఖ అమరవీరులకు నివాళులు .

రుద్రవరం. పల్లె వెలుగు: అటవీ శాఖలో విధులు నిర్వహిస్తూ అమరులైన అటవీ వీరులకు



అటవీ శాఖ అధికారులు సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రేంజ్ అధికారి మూర్తుజావలి సూచనల మేరకు డిప్యూటీ రేంజ్ అధికారి అన్వర్ హుస్సేన్ సమక్షంలో రుద్రవరం అటవీ క్షేత్ర అధికారి కార్యాలయం ఆవరణంలో అటవీ శాఖలో అధికారులు సిబ్బంది చేసిన త్యాగాలను అందించిన సేవలను స్మరించుకుంటూ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడవులు మరియు వన్యప్రాణులను ఐక్యతతో, నిజాయితీతో కాపాడాల్సిన అవసరాన్ని గుర్తు చేసుకుంటూ జోహార్ అమరవీరులు అంటూ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు మాబుఖాన్, రామకృష్ణ, శ్రీనివాసులు, జేమ్స్ పాల్, బీట్ అధికారులు నగేష్, నాగహుసేనయ్య, నరసింహారెడ్డి, సురేంద్ర గౌడ్, మదన్ గోపాల్ తో పాటు ప్రొటెక్షన్ వాచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ చౌడేశ్వరి దేవస్థానానికి భక్తుల విరాళం



బనగానపల్లె , నవంబర్ 10, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి శ్రీ సత్య సాయి జిల్లా, ధర్మవరం పట్టణానికి చెందిన చరణ్ ప్రసాద్, ఆయన సతీమణి దాసరి మోక్షరూపిణి , వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు 50,116/- రూ" చందాను ఆలయ డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల సమక్షంలో ఆలయ అర్చకులకు మంగళవారం అందచేశారు.

బండి ఆత్మకూరులో అమరవీరుల సంస్మరణ దినోత్సవం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 10: బండి నిర్వహణలో అటవీ సంపద పరిరక్షణ కోసం అర్పించారు. అటవీ సంపదను కాపాడటం





అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ ఆత్మకూరు లోని అటవీ క్షేత్ర అధికారి సందర్భంగా అటవీ సంపద వన్యప్రాణుల సంరక్షణ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర అటవీ పర్యావరణ పరిరక్షణ కోసం తమ ప్రాణాలను అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సైతం లెక్కచేయకుండా విధినిర్వాణంలో నిర్వహించారు. అటవీ రేంజ్ అధికారి నాసిర్ ఖా అమరులైన అటవీ శాఖ సిబ్బంది సేవలను అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో విధి స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అడవుల విస్తీర్ణాన్ని పెంపొందించడం వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతాన్ని రేంజ్ అధికారి పేర్కొన్నారు. అటవీ అమరవీరుల త్యాగాలు అటవీశాఖ సిబ్బందికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీర్ రేంజ్ అధికారితోపాటు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు ఖాసీం నాయక్ తో పాటు సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

రైతులకు తక్కువ ప్రీమియంతో భరోసా

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 10: బండి ఆత్మకూరు మండల పరిధిలోని ఎర్రగుంట్ల





గ్రామంలో రబీలో సాగు చేసిన జొన్న పంటను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీ 2026-27 సీజన్‌కు సంబంధించి రైతులకు పంటల బీమా సౌకర్యం కల్పించేందుకు పంటల వారీగా బీమా మొత్తం, రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వివరాలను ప్రకటించారు. ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టపోయే రైతులకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం అని వారు తెలిపారు.

ఈ పథకం కింద రైతులు పంటను బట్టి కేవలం 0.20 శాతం నుంచి 0.30 శాతం వరకు మాత్రమే ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.ఎకరాకు

శనగ కు రూ.84,వరి పంటకు రూ.126, జొన్నకు రూ.59, మినుముకు రూ.48, వేరుశనగకు రూ.64, ఉల్లికి రూ.90 చొప్పున రైతులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులకు పంట బీమా భరోసా కల్పిస్తుందని తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు లోగా పంట బీమా చేసుకోవాలని, రైతులు తమ పంటల సాగు వివరాలతో సంబంధిత రైతు సేవ కేంద్రం సిబ్బందిని లేదా సమీపంలోని సిఎస్ఈ మీసేవ కేంద్రాలను సంప్రదించి బీమా నమోదు చేసుకోవాలని వారు సూచించారు.


జొన్నలో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

రబీలో సాగు చేసిన జొన్న పంటకు వాతావరణ ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడం వలన కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నదని రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ పవన్ తెలిపారు. నివారణకు లద్దె పురుగులు ఆకర్పించడానికి విషపు ఎరలను సాయంత్రం వేళలో పొలంలో అక్కడక్కడ ఉంచాలి,విషపు ఎర తయారీకి 10 కిలోల తవుడుకు 2 కిలోల బెల్లం కలిపి రాత్రంతా పులియబెట్టి, ఉదయం వేళ 500మి. మోనోక్రోటోఫాస్ లేదా 300 గ్రా. థయోడికార్బ్ మందును కలిపి పొలంలో ఉంచాలి. తొలిదశలో పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 20% సి.సి. 2.5 మి.లీ / నీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఈమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి 80 గ్రా మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. విత్తిన 40-45 రోజులు దశలో స్పైనోసాడ్ 40% ఎస్.సి. 60 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పురుగు ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు లాంబ్డాసైహాలోత్రినే 20% ఇసి 200 మి.లీ. ముందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. మందులు పిచికారీ చేసేటప్పుడు మొవ్వు సుడులు బాగా తడిసేలా పిచికారీ చేయాలని ఏఓ రైతులకు సూచించారు.

ఎన్నికల ఖర్చుల నిర్వహణపై కార్యదర్శులు అసహనం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 10:



ఎన్నికలకు హాజరయ్యే సిబ్బందికి సరైన వసతులు కల్పించండి. సి బ్బందికి టిఫిన్లు భోజన వసతుల ఏర్పాటులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోండి. వీటికి సంబంధించి ఖర్చుల నిర్వహణకు బిల్లులు ఇప్పించే పూచి నాదంటూ రిటర్నింగ్ అధికారి పంచాయతీ కార్యదర్శులకు హామీ ఇచ్చారు. రిటర్నింగ్ అధికారి ఇచ్చిన హామీతో పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని వసతులు కల్పించారు. ప్రస్తుతం వాటికి సంబంధించిన బిల్లులను మంజూరు చేయడంలో ఎంపీడీవో మీనమేషాలు లెక్కిస్తూ ఉండటంతో పంచాయతీ కార్యదర్శులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరు మండలంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి 42 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఎన్నికలకు హాజరయ్యే సిబ్బందికి భోజనాలు సరైన వసతులు కల్పించడంలో పంచాయతీ కార్యదర్శులే బాధ్యత వహించారు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్లో పదివేల రూపాయలకు పైబడి ఖర్చయింది. ఇందుకు సంబంధించి బిల్లులు మంజూరు చేయించుకునేందుకు కార్యదర్శులు రెండు రోజుల నుండి ఎంపీడీవో కార్యాలయం చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. మంగళవారం ఎంపీడీవో అందుబాటులో ఉండడంతో కార్యదర్శులు అందరూ ఎంపీడీవో ను కలిసి బిల్లుల విషయంపై విన్నవించుకున్నారు. ఎన్నికల నిర్వహణకు లక్షల రూపాయలలో ఖర్చు అయిందని, నామినేషన్ల నిర్వహణకు భోజనాలకు,అంతా అయిపోయిందని,ప్రస్తుతానికి ఏదో విధంగా సర్దుబాటు చేసుకోండి అని ఉచిత సలహా ఇచ్చారు. రిటర్నింగ్ అధికారి ఇచ్చిన హామీతో తాము పోలింగ్ స్టేషన్లో వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శులు వాపోయినట్లుగా తెలుస్తోంది. అయితే ప్రస్తుతానికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు ఇస్తానని దీనితో సర్దుకోవాలని ఎంపీడీవో కార్యదర్శులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఎన్నికల ఖర్చుకు అంతా అయిపోయిందన్న అధికారులు అప్పటికప్పుడు మొత్తం పోలీస్ స్టేషన్లకు సంబంధించి బ్యాంకు ద్వారా డబ్బును డ్రా చేసి తీసుకొని వచ్చారు. కొందరు మహిళా కార్యదర్శిలు వచ్చిందే చాలంటూ పోలింగ్ బూత్ కు 3000 రూపాయలు చొప్పున తీసుకొని వెళ్ళిపోయారు. అయితే మిగతా కార్యదర్శులు మూడు వేల రూపాయలను తీసుకునేందుకు మొదట్లో నిరాకరించి నప్పటికీ వారు కూడా ఇదే పద్ధతిలో సరిపుచ్చుకున్నారు. వేల రూపాయల్లో ఖర్చు చేస్తే మూడు వేల రూపాయలు చొప్పున చేతిలో పెడితే మా పరిస్థితి ఏమిటని కొందరు కార్యదర్శులు ప్రశ్నిస్తున్నారు. రాబోవు పంచాయతీ ఎన్నికల్లో ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉంటుందని కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో కార్యదర్శులు ఎన్నికల నిర్వహణపై చేతులెత్తేసే పరిస్థితులు ఏర్పడుతాయని సమాచారం. పక్క మండలాల్లో ఒక్కొక్క కార్యదర్శికి పోలింగ్ బూత్ కు 8 వేల రూపాయల చొప్పున కార్యదర్శులకు చెల్లించారు. మరి బండి ఆత్మకూరు మండలంలో మూడు వేల రూపాయల చెల్లించడంలో అధికారుల ఆంతర్యం ఏమిటో అంతు పట్టడం లేదు.

-డిప్యూటీ సి ఈ ఓ తో మాట్లాడండి -ఆర్వో లీలావతి

పంచాయతీ కార్యదర్శుల బిల్లుల చెల్లింపులో డిప్యూటీ సీఈవో తో మాట్లాడండి అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలావతి పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపు విషయముపై మంగళవారం పల్లె వెలుగు విలేకరి చరవాణి ద్వారా ఆర్ వో ను ప్రశ్నిస్తే పై విధంగా సమాధానం ఇచ్చారు. ఫైనాన్షియల్ మ్యాటర్ తో తనకు సంబంధం లేదని పేర్కొనటం కొసమెరుపు.

నేల ఆరోగ్య పరిరక్షణకు
ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.



☛భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలి .

☛రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్, ఆర్ ఏ ఆర్ ఎస్, నంద్యాల డా. వి. జయలక్ష్మి.

☛నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసార క్షీణతను అరికట్టడం : అసోసియేట్ డీన్, అగ్రికల్చరల్ కాలేజ్, మహానంది డా. శ్యామ్ రాజ్ నాయక్.

☛వ్యవసాయానికి భూమి, నీరు, విత్తనం, వాతావరణం అత్యంత కీలకశీ : జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసార క్షీణతను అరికట్టడం, రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఖేత్ బచావో అభియాన్" ముఖ్య ఉద్దేశ్యం అని రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్, ఆర్ ఏ ఆర్ ఎస్, నంద్యాల డా. వి. జయలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు ప్రాంతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం నంద్యాల వారి ఆదర్వం లో "ఖేత్ బచావో అభియాన్ "పాలం సంరక్షణ కార్యక్రమం ను రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్, ఆర్ ఏ ఆర్ ఎఫ్, నంద్యాల డా. వి. జయలక్ష్మి నిర్వహించారు.

రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్, ఆర్ ఏ ఆర్ ఎస్ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, భూసార క్షీణతను అరికట్టడం, రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. దేశవ్యాప్తంగా కేతే బచావో అభియాన్ పొలం



సంరక్షణ కార్యక్రమం జాతీయ ఉద్యమం అక్టోబర్ 22 నుంచి నవంబర్ 30 వరకు దేశవ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. దేశంలోని 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 700కు పైగా జిల్లాలు, 50 వేల గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు.

భారతదేశంలో సుమారు 30 శాతం సాగు భూమి నేల క్షీణత, ఎడారీకరణ వంటి సమస్యలను ఎదుర్కొంటోందని, నేల కోత, అడవుల నరికివేత తదితర కారణాలతో భూసారం దెబ్బతింటోందని అన్నారు. భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే నేల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నేలలో సేంద్రీయ కార్బన్ శాతాన్ని పెంచడం, భూసార పరీక్షల ఆధారంగా సమతుల్యంగా ఎరువులను వినియోగించడం, సాయిల్ హెల్త్ కార్డుల సూచనలను పాటించడం, పంట మార్పిడి విధానాలను అవలంబించడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించి భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు.

అగ్రికల్చరల్ కాలేజ్ అసోసియేట్ డీన్ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా "ఖేత్ బచావో" అభియాన్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది రైతులకు ఈ ఉద్యమాన్ని చేరవేయాలనే లక్ష్యంతో వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఈ అభియాన్ ప్రధానంగా మూడు అంశాలైనా నేలను పరిరక్షించడం, రసాయనాలు మరియు ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించడం ముఖ్య ఉద్దేశశీ అని అన్నారు. భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, మానవాళి మనుగడకు, ఆహార భద్రతకు ప్రధాన ఆధారమని అని అన్నారు. నేల సారాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో వ్యవసాయ ఉత్పాదకత తగ్గి ఆహార భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు నేల పరీక్షలు చేయించుకోవడం, సేంద్రియ పదార్థాల వినియోగాన్ని పెంచడం, అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం అవసరమని తెలిపారు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ రంగం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, ఒకప్పుడు లాభసాటిగా ఉన్న వ్యవసాయం నేడు వివిధ కారణాలతో సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులకు రైతులు, శాస్త్రవేత్తలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి భూమి, నీరు, విత్తనం, వాతావరణం అనే నాలుగు అంశాలు అత్యంత కీలకమని, వీటిలో భూమి ఆరోగ్యం వ్యవసాయ ఉత్పాదకతకు పునాది వంటిదని వివరించారు. రసాయనిక ఎరువులు, పురుగు మందులను అధికంగా వినియోగించడం వల్ల నేలలో సహజసిద్ధమైన సారవంతం తగ్గిపోవడంతో పాటు నేల ఆరోగ్యం క్షీణిస్తోందని తెలిపారు.

హరిత విప్లవం ద్వారా వ్యవసాయ దిగుబడులు గణనీయంగా పెరిగినప్పటికీ, కాలక్రమేణా రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం అధికమై భూమి సహజ స్వభావం, సారం దెబ్బతిన్నాయని వివరించారు. అధిక దిగుబడుల కోసం విచక్షణారహితంగా రసాయనాలను వినియోగించడం వల్ల దీర్ఘకాలంలో వ్యవసాయ భూములపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందనీ, ఈ నేపథ్యంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహం చాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ, జీవామృతం, ద్రవ జీవామృతం వంటి ప్రకృతి సిద్ధమైన సేంద్రియ ద్రావణాలను, జీవ ఆధారిత వ్యవసాయ పద్ధతులను అవలంబించాలన్నారు.

రైతులు తక్షణ దిగుబడితో పాటు భూమి దీర్ఘకాలిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, శాస్త్రీయంగా నిరూపితమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ సుస్థిర వ్యవసాయం దిశగా ముందుకు సాగాలని అన్నారు. నేల ఆరోగ్య పరిరక్షణే సుస్థిర వ్యవసాయానికి పునాది. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా భూమిని, పర్యావరణాన్ని, భవిష్యత్ తరాల ఆహార భద్రతను కాపాడుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖేత్ బచావో బుక్ లెట్ ను ఆవిష్కరించారు. అనంతరం రైతులకు భూసార ఆరోగ్య పత్రాలను పంపిణీ చేశారు.

ఈ అసోసియేట్ డీన్, అగ్రికల్చరల్ కాలేజ్, మహానంది డా. శ్యామ్ రాజ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, నంద్యాల డి ఆర్ పి, ఏ డి ఏ, ఏ పి సి ఎల్ ఎఫ్ శ్రీనివాసులు ?కె. బాలా మద్దిలేటి, ఐఎఫ్ఎన్ కోఆర్డినేటర్, నంద్యాల, ?డి. సూరిబాబు, ఐఎఫ్ఎన్ కోఆర్డినేటర్, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


జడ్పీ ,ఎంపీపీఅధ్యక్షులుగ ప్రమాణస్వీకారం చేయకముందే
పల్లెల్లో పంచాయతీ ఎన్నికల పోరు

☛గ్రామాలలో ఎన్నికల పండుగ వాతావరణం

☛అధ్యక్షపదవులకోసంనాయకుల ఎదురుచూపులు

☛గ్రామ సర్పంచ్ పదవులు దక్కించుకునే పనిలో గ్రామ నాయకులు

దొర్నిపాడు నవంబర్ 10 పల్లె వెలుగు న్యూస్ ఆంధ్ర ప్రదేశ్ లో ఈనెల ఐదున జరిగిన ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు జడ్పీ, ఎంపీపీ అధ్యక్ష పదవులు పొందక ముందే పల్లెల్లో పంచాయతీ ఎన్నికల పోరు మొదలైంది, దీంతో పల్లెల్లో పంచాయతీ ఎన్నికలుపండుగవాతావరణాన్ని తలపిస్తున్నాయి, జడ్పీ ,ఎంపీపీ అధ్యక్షుల పీఠం కోసం నాయకు లు ఒక వైపు ఎదురు చూస్తుంటే, మరోవైపు గ్రామ ఆధిపత్యాన్ని కైవసం చేసుకోవడానికి సర్పంచి పదముదక్కించుకునేపనిలోగ్రామనాయకులునిమగ్నమయ్యారు, రాష్ట్ర ప్రభుత్వము వరుసగా ఎంపీటీసీ, జడ్పిటిసి ,మున్సిపల్ పంచాయతీ పంచాయతి ఎన్నికలకు నోటిఫికేషన్ రానున్నట్లు



ఎన్నికలు ఆ వెంటనే సహకార సంఘాల ఎన్నికలు కూడా జరిపించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది ఈనెల 19న 659 మండల పరిషత్, ఎంపీపీ ఉపాధ్యక్ష అదే విధంగా 20న 28 జిల్లాల పరిషత్ ,చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది ,ఈ క్రమంలోనే ఈనెల 13న సమాచారం నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఈనెల 15 ,17 నామినేషన్ల స్వీకరణ ,18న పరిశీలన, 21న ఉపసంహరణ26న పంచాయతీ ఎన్నికల పోలింగ్ అదేరోజు ఓట్లు లెక్కింపు ఫలితాలు ఉంటాయి వరుసగాఎన్నికలు ఎన్ని వచ్చినా వర్షంరాలేదనేఆవేదన,ఆలోచనలో ప్రజలు ఉన్నారు

ఇంటర్ బోర్డు డి ఐ ఈ ఓ శంకర్ నాయక్ పర్యటన -- విద్యా సమీక్ష.

రుద్రవరం.పల్లె వెలుగు : రుద్రవరం ఏపీ మోడల్ స్కూల్ ను డీఐఈఓ ఇంటర్ బోర్డు శంకర్



నాయక్ సందర్శించి, పాఠశాల మరియు కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల అభ్యసన స్థాయి, పరీక్షల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై విద్యార్థుల విద్యా ప్రగతి, నాణ్యమైన విద్య అందించడం, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి అంశాలపై విలువైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు. ఇంకా జేఈఈ, ఎంబిబిఎస్ సీట్లు తప్పనిసరిగా రావాలి అని అన్నారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ రజిని మాటలాడుతూ అధికారుల పర్యటన మన పాఠశాల విద్యా అభివృద్ధికి, విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు మరింత ప్రోత్సాహాన్ని అందించింది అని అన్నారు. సమీక్షలోఉపాధ్యాయ బృందం, నజీయా బేగం, ఈరన్న, బషీర్, రఫీ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ రాజ్యసభ సభ్యులు టి. జి వెంకటేష్ ను సన్మానించిన
కోవెలకుంట్ల ఆర్య వైశ్య సంఘం నాయకులు

బనగానపల్లె, నవంబర్ 10,పల్లెవెలుగు కోవెలకుంట్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా కాల్వ నాగేశ్వరావు ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ , మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య ను కలిసి శు





భాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు టంగుటూరు సీనయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి ,శ్రీరామ సుబ్రహ్మణ్యం,వంకదారి వేణుగోపాల్ , తాల్లేపల్లి జగదీష్, కాల్వ శివ నాగయ్య, ఇసుకల లక్ష్మీప్రసాద్, శిల్పా సుబ్రహ్మణ్యం, భూమా కన్నయ్య, అడ్డగళ్ళ సుబ్రహ్మణ్యం,కాల్వ సుబ్రమణ్యం, పాల్వాది సుబ్రహ్మణ్యం, అడ్డగళ్ళ ఆనంద్ బాబు, భూమా నాగరాజు, బైసాని సత్యాలు, నూకల వాసు, ఎమ్ ఆర్ సతీష్ ,కాల్వ లహరీష్ , భూమా నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప స్వాములకు అన్నదాన శిబిరం ప్రారంభం

బనగానపల్లె, నవంబర్ 10, పల్లెవెలుగు కాటసాని తిరుపాల్ రెడ్డి ప్రారంభించారు





పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసిన స్వాములకు ఉచిత అన్నదాన శిబిరాన్ని వైసీపీ అవుకు మండల కన్వీనర్ మంగళవారం పట్టణంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసిన స్వాములకు అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన శిబిరాన్ని కాటసాని తిరుపాల్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్ రెడ్డి స్వాములకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి అయ్యప్ప మాల వేసిన స్వాములకు ఉచిత అన్నదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో అయ్యప్పస్వామి అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు అయ్యప్ప మాల వేసిన స్వాములకు అందరికీ ఉచితంగా మధ్యాహ్నం, రాత్రి భిక్షా ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీక్ష స్వీకరించిన స్వాములందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రముఖ పారిశ్రామిక వేత్తలు సి.హెచ్. నాగిరెడ్డి, దోనపాటి మహేశ్వర రెడ్డి, ఎంపీటీసీల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు గోపవరం గోపాల్ రెడ్డి , బి. రామసుబ్బారెడ్డి, అయ్యప్ప భక్తులు,అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్దపులి దాడిలో బాధితులకు నష్టపరిహారం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 10: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సోమయాజులపల్లె గ్రామంలో పెద్దపులి దాడిలో మృతి చెందిన ఆవుల యజమానులకు అటవీ శాఖ తరఫున మంగళవారం నష్టపరిహారం అందజేశారు. ,డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ చైతన్య కుమార్ రెడ్డి ప్రాజెక్ట్ టైగర్, నంద్యాల వారి చేతుల మీదుగా, బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి జెడ్ నాసిర్ ఝా సమక్షంలో బాధిత ఆవుల యజమానులకు నష్టపరిహార చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. సోమయాజులపల్లె గ్రామానికి చెందిన బాధిత రైతు తెలుగు సుబ్బరాయుడుకు రూ.30 వేల రూపాయలు శ్రీనివాసులుకు15, వేల రూపాయలు చొప్పున .45, వేల రూపాయలు నష్టపరిహారాన్ని చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది. పెద్దపులి దాడుల వల్ల పశువులను కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందజేస్తామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

బనగానపల్లె, నవంబర్ 10, పల్లెవెలుగు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం పట్టణంలో



గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని పోలీసులు కవాతు నిర్వహించారు ఎన్నికల నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షేరాన్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఎవరైనా అల్లర్లకు పాల్పడినా,హింసకు ప్రేరేపించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులు ఆయా వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలకు భద్రత కల్పించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉందని తెలిపారు. .ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దుగ్గిరెడ్డి, కల్పన , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..


గుండెపోటుతో మృతి చెందిన కుటుంబానికి టీడీపీ నాయకుల ఆర్థిక సాయం..

పాణ్యం నవంబర్ 10 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని బోయపేటకు చెందిన కరిమద్దెల



తిరుపాలు (38) నిన్న ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న పాణ్యం టిడిపి నాయకుడు పాణ్యం మండల మాజీ ఉపసర్పంచ్ పాలెం చంద్రారెడ్డి, టీడీపీ నాయకులు లక్ష్మీ నాయక్ మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా తమ వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతుని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసోత్సవాలు





మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస వేడుకలను ప్రారంభించారు. మంగళవారం రాత్రి అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆకాశ దీప కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా సకల దేవతలను ఆహ్వానిస్తూ ఆకాశదీపాన్ని వెలిగించి ధ్వజస్తంభం పైకి చేర్చారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు నారాయణరెడ్డి, శ్రీవారి సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

కూతురికి బ్రెయిన్ ట్యూమర్ తో

తల్లడిల్లి పోతున్న పేద పూజారి

శిల్పా 50 వేల ఆర్థిక సాయం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 10: ఆ గ్రామంలో ప్రజలందరూ బాగుండాలని దేవాలయంలో 20 సంవత్సరాల నుండి ఓ పేద పూజారి పూజలు నిర్వహిస్తున్నారు. అందరూ బాగుండాలని ఆకాంక్షిస్తూ పూజలు చేస్తున్న ఆ పూజారి కుటుంబం పైనే విధి వింత నాటకం ఆడుతూ ఉంది. పూజారి కన్న కూతురి పై బ్రెయిన్ ట్యూమర్ రూపంలో వెంటాడుతూ ఉంది. చికిత్స నిర్వహణకు ఆర్థిక లేమి కారణంగా ఆ కుటుంబం అల్లాడి పోతూ ఉంది. దాతల ఆర్థిక సహాయం కొరకు ఆ కుటుంబం ఆర్థిగా ఎదురుచూస్తూ ఉంది ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కోవెలకుంట్ల మండలం కంపమల గ్రామానికి చెందిన కె.వి జనార్ధన శాస్త్రి 20 సంవత్సరాల క్రితం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్న పల్లె గ్రామానికి వచ్చి, గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చకత్వం చేస్తూ ఉన్నారు. జనార్ధన శాస్త్రికి ఇరువురు ఆడపిల్లలు సంతానం కాగా శ్రీజ సునందిని (15) నంద్యాలలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి చదువుతూ ఉంది. శ్రీజకు తరచూ తలనొప్పి రావడంతో హైదరాబాదులో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించగా బ్రెయిన్ ట్యూమర్ వచ్చిందని తెలిసింది. ఈ సంఘటన 2025 వ సంవత్సరంలో జరిగింది. అప్పట్లో హైదరాబాదులో శ్రీజకు బ్రెయిన్ ట్యూమర్ కు చికిత్స చేయడంతో కోలుకోవడం జరిగింది. శ్రీజ కోలుకుందన్న ఆనందం ఆ కుటుంబంలో ఎక్కువ రోజులు



ఉండలేదు. బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి తిరిగి తిరగబెట్టింది. నెల రోజుల క్రితమే తిరిగి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధికి చికిత్స చేయించారు. రెండుసార్లు ఆపరేషన్ జరగడంతో 40 లక్షల రూపాయల దాకా ఖర్చు కావడంతో ఆ పేద పూజారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో అల్లాడిపోతూ ఉంది. కన్న కూతురి పరిస్థితిని దుస్థితిని చూసి జనార్ధన శాస్త్రి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. జనార్ధన శాస్త్రి ఆర్థిక పరిస్థితులను చలించి పోయిన గ్రామస్తులు కొందరు ఈ విషయాన్ని శ్రీశైలం మాజీ శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. మానవతా దృక్పథంతో చక్రపాణి రెడ్డి ఆ పేద పూజారి కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.



గ్రామస్తులు కొందరు అదనంగా 88 వేల రూపాయలను వసూలు చేసి జనార్ధన శాస్త్రి కుటుంబానికి అందజేశారు. ఎలాంటి స్థిర చ రాస్తులు లేని జనార్ధన శాస్త్రి, దేవాలయం ద్వారా వచ్చే జీతంతోనే జీవన ప్రయాణం సాగిస్తున్నారు. పేద పూజారి కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసేవారు 9948110469లి వాట్సాప్ నంబర్ కు ఆర్థిక సహాయం అందజేస్తారని ఆశిద్దాం!

అహోబిలం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఘనంగా గోవర్ధన పూజ.

రుద్రవరం.పల్లె వెలుగు : మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో ఇస్కాన్ అహోబిలం





టెంపుల్ లో గోవర్ధన పూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పాడ్యమి సందర్భంగా గోపూజ కార్యక్రమాలతోపాటు గోవర్ధన పూజ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ మందిరం నిర్వాహకులు చంద్రకేశవదాసు ప్రభు మాట్లాడుతూ శ్రీకృష్ణుని యొక్క లీలలలో గోవర్ధన పర్వతాన్ని చిటికెన వేలుతో ఎత్తిన లీల ఎంతో విశేష ఘట్టమని అన్నారు. ద్వాపర యుగంలో ఇదే రోజున ఆయన గోవర్ధనగిరిని ఎత్తడం జరిగిందని గుర్తు చేశారు. పవిత్రమైన ఈ రోజున ఇస్కాన్ మందిరం ప్రాంగణంలో గోవర్ధనగిరి పర్వత నమూనాను ఏర్పాటు చేశామన్నారు. గోవర్ధనగిరి నమూనా ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గిరిరాజ్ అభిషేకం, హారతులు, పుష్పారాధనలు, గోవర్ధన్ పూజా హారతి, గోవర్ధన పర్వత పూజ, గోవర్ధన గిరి ప్రదక్షిణలు, గోపూజ, గంగాజలం వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులచే కీర్తనలు, గోవర్ధన లీల కథ ప్రవచనాలు, సంపూర్ణ ప్రసాద వితరణ, కార్యక్రమాలతోపాటు శ్రీకృష్ణ భగవానునికి విశేష పూజలు నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తాదులకు ప్రసాదంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

● అయ్యలూరు మెట్ట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ. ● స్థానిక ప్రజలతో ప్రమాదానికి గల కారణాలపై ఆరా. ● రహదారి భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. ● జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఐపీఎస్.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల--ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై అయ్యలూరు మెట్ట సమీపంలో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటనపై జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ సంఘటన స్థలాన్ని స్వయంగా సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ , ప్రమాదానికి గల కారణాలు, రహదారిపై ఉన్న వాస్తవ పరిస్థితులు, ప్రమాదం జరిగిన తీరుపై స్థానిక ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు




అంశాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

"రోడ్డు ప్రమాదాలలో అత్యధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయి. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన కారణంగా అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి వాహనదారుడు రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. వాహనాలను నిర్దేశిత వేగ పరిమితుల్లో నడపాలి. రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ప్రయాణించాలి. డ్రైవింగ్ సమయంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, ఇతర వాహనదారులు మరియు పాదచారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి, ప్రాణాలను కాపాడుకోవచ్చు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలి." అని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతకు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.



ప్రధమనందిలో అన్నప్రసాద వితరణ.

చండీ హోమంలో పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కార్తీక మాసం ఆధ్యాత్మిక విశిష్టతను చాటుతూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పిలుపునిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రసిద్ధ ప్రధమనంది ఆలయంలో కార్తీక వనసోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన చండీ హోమంలో కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక మాస శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక చింతనకు, దైవారాధనకు ఎంతో పవిత్రమైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకుని ఆధ్యాత్మిక ప్రశాంతతను పొందాలని ఆకాంక్షించారు.

ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాద వితరణ ఎంతో ఉపయోగకరమని, అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్తీక మాసోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు.

లారీ ఓనర్ నుంచి చోరీ మాస్టర్‌గా!

- **రూ. 10 లక్షల లారీ మాయం: సీసీ కెమెరాల నిఘాలో దొరికిన నిందితులు**
- **ఫైనాన్స్ దెబ్బకు అప్పులపాలు.. తేలికగా సంపాదించేందుకు దొంగతనం బాట**
- **ఇద్దరు నిందితుల అరెస్ట్.. పక్కా ప్లాన్‌ను ఛేదించిన కర్నూలు 4వ టౌన్ పోలీసులు**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో లారీల యజమానిగా దర్జాగా బతికిన ఓ వ్యక్తి, వ్యాపారంలో నష్టాలు చుట్టుముట్టడంతో నేరాల బాట పట్టాడు. అప్పుల ఊబి నుంచి గట్టెక్కేందుకు దొంగతనాన్ని ఏకైక మార్గంగా ఎంచుకుని కటకటాలపాలయ్యాడు. కర్నూలు నగరంలో సంచలనం సృష్టించిన రూ. 10 లక్షల విలువైన లారీ చోరీ కేసును 4వ టౌన్ పోలీసులు చాకచక్యంగా ఛేదించి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.

అసలేం జరిగింది?

కర్నూలు వన్ టౌన్ పరిధిలోని దండిగేరికి చెందిన ప్రేమనాథ్ తన లారీని (నెం. ఆంధ్రా04 ఖ 5526) రిలయన్స్ మార్ట్ సమీపంలోని లారీ అసోసియేషన్ యార్డులో పార్క్ చేశారు. అయితే, ఆ లారీని గుర్తుతెలియని దుండగులు దొంగిలించినట్లు బాధితుడు 4వ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసులను నడిపించిన సీసీ ఫుటేజ్:

యార్డు పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌లను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులకు ఇద్దరు వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. లోతైన విచారణ జరపగా, వారు నగరంలోని ముజాఫర్ నగర్‌కు చెందిన సతీష్, గోపాల్‌గా తేలింది.



పందిపాడు వద్ద పక్కా స్కెచ్‌తో పట్టివేత:

నిందితులు పందిపాడు సమీపంలోని గోడ ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ఉన్నట్లు కచ్చితమైన సమాచారం అందడంతో, ఇన్‌స్పెక్టర్ బి.వి. విక్రమ సింహ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి చేశారు. అక్కడే దాచి ఉంచిన సుమారు రూ. 10 లక్షల విలువైన లారీని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు.

డ్రైవర్ టు ఓనర్.. అక్కడి నుంచి ఖైదీగా:

పోలీసుల విచారణలో నిందితుడు సతీష్ నేర చరిత్ర బయటపడింది. మొదట్లో లారీ డ్రైవర్‌గా పనిచేసిన సతీష్, అతి తక్కువ సమయంలోనే రెండు లారీలను కొనుగోలు చేసి ఓనర్‌గా మారాడు. అయితే వ్యాపారంలో తీవ్ర నష్టాలు రావడంతో కిస్తీలు కట్టలేకపోయాడు. దీంతో ఫైనాన్స్ కంపెనీలు ఆ రెండు లారీలను సీజ్ చేశాయి. అప్పుల బాధ తాళలేక తిరిగి యాక్టింగ్ డ్రైవర్‌గా మారిన సతీష్, ఎలాగైనా పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించాలనే దురాశతో లారీని చోరీ చేసి విక్రయించాలని ప్లాన్ వేశాడు. తోడైన పాత నేరస్థుడు: ఈ చోరీలో సతీష్‌కు సహకరించిన గోపాల్ ఏమాత్రం సామాన్యుడు కాదు. అతనిపై ఇప్పటికే కర్నూలు 4వ టౌన్, ఆత్మకూరు తదితర పోలీస్ స్టేషన్లలో 8కి పైగా దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. అప్పుల్లో ఉన్న సతీష్, పాత నేరగాడైన గోపాల్‌తో చేతులు కలిపి ఈ దోపిడీకి పాల్పడినట్లు విచారణలో స్పష్టమైంది. వీరిద్దరిపై 'సస్పెక్ట్ షీట్లు' (రౌడీ షీట్) తెరిచి కఠిన నిఘా ఉంచుతున్నామని, నేర ప్రవృత్తి గల వ్యక్తుల పట్ల ఉపేక్షించేది లేదని ఇన్‌స్పెక్టర్ బి.వి. విక్రమ సింహ హెచ్చరించారు. కేసును వేగంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు.

32 గ్రామాలకు కేటాయింపులు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల నియోజకవర్గంలోని నంద్యాల, గోస్పాడు మండలాల్లో గ్రామ పంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి.



రెండు మండలాల్లో 32 గ్రామ పంచాయతీలు ఉండగా, 15 జనరల్, 9 బీసీ, 8 ఎస్సీ కేటగిరీలకు కేటాయించారు. వీటిలో 16 స్థానాలు మహిళలకు రిజర్వు అయ్యాయి. నంద్యాల మండలం: అయ్యలూరు -- బీసీ మహిళ, భీమవరం -- బీసీ మహిళ, బిల్లలాపురం -- జనరల్ మహిళ, బ్రాహ్మణపల్లె -- జనరల్, చాబోలు -- బీసీ, చాపిరేవుల -- బీసీ, గుంతనాల -- ఎస్సీ, కానాల -- జనరల్, కొత్తపల్లి -- జనరల్, మిట్నాల -- జనరల్ మహిళ, మునగాల -- ఎస్సీ మహిళ, పాండురంగాపురం -- జనరల్, పెద్దకొట్టాల -- జనరల్ మహిళ, పోలూరు -- బీసీ మహిళ, పులిమద్ది -- ఎస్సీ మహిళ, పుసులూరు -- జనరల్ మహిళ, రాయమల్కాపురం -- ఎస్సీ. గోస్పాడు మండలం: దీబగుంట్ల -- జనరల్, గోస్పాడు -- బీసీ, జల్లెల -- బీసీ మహిళ, జూలేపల్లె -- జనరల్ మహిళ, కానాలపల్లె -- బీసీ మహిళ, ఎం.చింతకుంట -- జనరల్, ఎం.కృష్ణాపురం -- జనరల్ మహిళ, నెహ్రూనగర్ -- జనరల్, ఒంటివెలగల -- ఎస్సీ మహిళ, పసురుపాడు -- ఎస్సీ, రాయపాడు -- ఎస్సీ, ఎస్.నాగులవరం -- బీసీ, సాంబవరం -- జనరల్ మహిళ, తెల్లపురి -- ఎస్సీ మహిళ, యాళ్లూరు -- జనరల్. నవంబర్ 13న ఎన్నికల ప్రకటన విడుదల కానుండగా, 15 నుంచి 17 వరకు నామినేషన్ల స్వీకరణ, 18న పరిశీలన, 21న ఉపసంహరణ, 26న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు జరగనుంది.

పొగాకుతో ప్రాణాలకు ముప్పు

-విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని నూనెపల్లె



ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఎన్‌జీవో కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పొగాకు వినియోగం, అయోడిన్ ఉప్పు వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పొగాకు నియంత్రణ కార్యక్రమ సమన్వయకర్త చిన్న వీరన్న పాల్గొని పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. పట్టణ సమాజ ఆరోగ్య అధికారి గాజుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో అయోడిన్ ఉప్పు వినియోగించాలని, దీనివల్ల పిల్లల మెదడు ఎదుగుదలకు తోడ్పడటంతో పాటు థైరాయిడ్ సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో మానసిక ఎదుగుదలకు సంబంధించిన సమస్యలను గుర్తిస్తే తల్లిదండ్రులకు తెలియజేసి వైద్య పరీక్షలు చేయించాలని కళాశాల అధ్యాపకులను కోరారు. ఈ సందర్భంగా పొగాకు దుష్ప్రభావాలపై విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు, హార్సెల్ఫ్ సొసైటీ సిబ్బంది వెంకటేశ్వర్లు, 21వ వార్డు ఆరోగ్య కార్యదర్శి విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు నాగమని, శిరీష పాల్గొన్నారు.

పారిశుధ్య పనులపై కమిషనర్ తనిఖీ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న మంగళవారం ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించారు. బొమ్మలసత్రం, చాంద్‌బాడ, మూలన్‌పేట, టెక్కె ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, పైపులైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును, పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట



మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, పారిశుధ్య పర్యవేక్షకులు మురళీధర్, లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సహాయ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం...

టీకాతో తరాల ఆరోగ్యం

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ప్రతి ఏట 2 నుంచి 3 మిలియన్ల పిల్లలు చనిపోవడం గమనించారు. 1974 నుంచి నేటి వరకు టీకాలు వేయడం వల్ల కనీసం 154 మిలియన్ల ప్రాణాలు రక్షించబడ్డాయి. చిన్నతనంలోనే టీకాలు వేయించడం వల్ల డిప్తీరియా, టెటనస్, పోలియో, మీసిల్స్, కోవిడ్-19, న్యుమోనియా, రోటావైరస్ డయోరియా లాంటి పలు ప్రమాదకర వ్యాధులకు జీవితకాల అడ్డుకట్ట వేయబడింది. సులభంగా ప్రయోగించే చవకైన, అత్యంత ప్రభావిత టీకాలతో పౌర సమాజానికి జీవితకాల సురక్ష కవచం ఏర్పడుతుంది.

ప్రపంచ రోగనిరోధకత దినోత్సవం-2026 ఇతివృత్తం:

టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగుతున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 10 నవంబర్ రోజున "ప్రపంచ రోగనిరోధకత దినోత్సవం" లేదా "వరల్డ్ ఇమ్యునైజేషన్ డే" పాటించుట 1974 నుంచి కొనసాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పని చేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయబడుతున్నాయి. 2026 ప్రపంచ రోగనిరోధకత దినోత్సవ ఇతివృత్తంగా "తరాలన్నింటికీ టీకాల సురక్ష" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి.

భారత్‌లో ఇమ్యునైజేషన్ ఉద్యమం :

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాళుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూలనకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటించడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిప్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావైరస్య, జపనీస్ ఎన్‌సిఫలైటిస్, రుబెల్లా, న్యూమోకోకల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమేయడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది. 2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధనుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవాసులు అందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి. ప్రమాదకర అంటురోగాల కట్టడి, శిశు మరణాలను తగ్గించడం, సామాజిక ఆరోగ్య భాగ్యాలను పెంచడం, చవకగా టీకాలను అందుబాటులో ఉంచడం, సమాజ రోగనిరోధకా శక్తిని పెంచడం లాంటి ప్రధాన లక్ష్యాలతో కొనసాగుతున్న టీకా ఉద్యమాలను ప్రోత్సహించడం, సమాజ చైతన్యానికి పూనుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిద్దాం, టీకాస్త్రంతో పౌర సమాజ వ్యాధినిరోధకత పెంచుతూ ప్రాణాంతక వ్యాధులను తరిమేద్దాం. -డా: బుర్ర

మానవాళి పురోగతికి సైన్స్ అండ్ టెక్నాలజీ

నాటి పాత రాతి యుగం నుంచి నేటి డిజిటల్-ఏఐ యుగం వరకు మానవాళి జీవనశైలిలో ఎనలేని మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతర్జాలంతో భూమి కుగ్రామం అయిపోయింది. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం వెలిసింది. దేశాల సరిహద్దులు వెలవెలబోతున్నాయి. వేల కిమీ దూరాలు క్షణాల్లో ఆడియోవీడియో కాల్స్ ద్వారా దగ్గరవుతున్నాయి. వ్యవసాయం, విద్య, వైద్యం, సమాచార వితరణ లాంటి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఒకనాడు ఊహకందని ఇలాంటి అద్భుత నవ్య జీవన విధానాలు వైజ్ఞానిక సాంకేతిక శాస్త్రాల వల్లనే సుసాధ్యం అవుతున్నది. నేటి ఆవిష్కరణ రేపు పాతబడి పోతున్నది. సైన్స్ లేదా వైజ్ఞానిక శాస్త్రం పరిష్కరించని సమస్యలు ఉండడం లేదు. వైజ్ఞానిక శాస్త్ర మాధ్యమంగా సాంకేతిక ప్రగతి కొత్త పుంతలు తొక్కుతున్నది. మానవాళి అన్ని సమస్యలకు సరైన పరిష్కారాలు దొరుకుతున్నాయి. సుస్థిరాభివృద్ధికి అంతర్జాతీయ వైజ్ఞానికశాస్త్ర దశాబ్దం 2024-33: ప్రపంచవ్యాప్తంగా పౌర సమాజ సుస్థిరాభివృద్ధి, శాంతియుత సహజీవనానికి వైజ్ఞానిక శాస్త్రం విప్లవాత్మక భూమికను నిర్వహిస్తున్నది. ఇలాంటి విషయాలన్నింటినీ గమనిస్తున్న యునెస్కో 2002 నుంచి ప్రతి ఏట 10 నవంబర్ రోజున "శాంతి, అభివృద్ధికి ప్రపంచ వైజ్ఞానిక దినం (వరల్డ్ సైన్స్ డే ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్)"ను పాటిస్తున్నది. "సుస్థిరాభివృద్ధికి అంతర్జాతీయ వైద్ఞానికశాస్త్ర దశాబ్దం 2024-33 (ఇంటర్నేషనల్ డికేడ్ ఆఫ్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ 2024-33)" సమన్వయంతో శాంతి, అభివృద్ధికి ప్రపంచ వైజ్ఞానిక దినం వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా యువత, వైజ్ఞానికేతర సమూహాలను ఏకం చేస్తూ డిజిటల్ ప్రపంచపు సైన్స్ పాత్రను వివరించుట జరుగుతుంది. వైజ్ఞానిక శాస్త్ర ఫలాలతో ఉజ్వల భవిత: శాంతి, అభివృద్ధికి ప్రపంచ వైజ్ఞానిక దినం-2024 థీమ్‌గా "వైజ్ఞానిక శాస్త్రం ఎందుకు ముఖ్యం - మనసు నిమగ్నంతో శక్తివంతమైన భవిష్యత్తు (వై సైన్స్ మ్యాటర్స్ - ఎంగేజింగ్ మైండ్స్ అండ్ ఎంపవరింగ్ ఫ్యూచర్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సుస్థిర సమాజ స్థాపనలో సైన్స్‌తో పాటు సైంటిస్టుల భూమికను కూడా సామాన్య జనాలకు అవగాహన కల్పించడం, సైన్స్ అందిస్తున్న అద్భుత ఫలితాలతో మానవజాతి శాంతియుతంగా, సమగ్రాభివృద్ధి దిశగా దినదినం వడివడిగా అడుగులు వేస్తున్నది. మన జీవితాల్లో ఆర్థిక, సామాజిక, పర్యావరణ మార్పులకు పునాదిగా సైన్స్ ఆవిష్కరణలు నిలుస్తున్నాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రధాన భూమికను వైజ్ఞానిక శాస్త్రమే నిర్వహిస్తూ, మన ఉజ్వల శాంతియుత భవితకు ఊతం ఇస్తున్నది. సమాజోన్నతి, శాంతి స్థాపనలో వైజ్ఞానికశాస్త్రం: శాంతి, అభివృద్ధికి ప్రపంచ సైన్స్ దినం-2026 వేదికగా "సైన్స్ దౌత్యం ద్వారా ఉమ్మడి ప్రయత్నాలు" అనే ఇతివృత్తంతో ప్రజల్లో సైన్స్ పట్ల అవగాహన కల్పించడం, ప్రపంచ మానవాళిని ఏకం చేయడం, ప్రపంచ శాంతికి ఆజ్యం పోయడం, సమాజోన్నతికి సైన్స్‌ను వినియోగించడం, శాస్త్ర పరిశోధనలను కొనసాగించాల్సిన అవసరాన్ని చర్చించడం, సైన్స్ అందిస్తున్న ఫలాలతో మన దైనందిన జీవితాల్లో వచ్చిన మార్పులను వివరించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలి. వైజ్ఞానికశాస్త్ర కత్తికి రెండు వైపుల పదును ఉంటుందని గమనిస్తూ సైన్స్ అండ్ టెక్నాలజీ దుర్వినియోగాల నష్టాలను క్షుణ్ణంగా వివరించడం కూడా జరగాలి. స్థానిక స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు సైన్స్ ఆవిష్కరణలతో వచ్చిన టెక్నాలజీలను వ్యక్తులు, సంస్థలు, విద్యాలయాలు వివరించడం నిరంతరం కొనసాగాలి. తమలో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకునే సందర్భంగా ఈ వేదికలను వినియోగించుకోవడం, సైన్స్ అండ్ టెక్నాలజీలను మానవాభివృద్ధికి, సమాళ్లను అధిగమించే దిశగా సమర్థవంతంగా వాడుకోవడం, సైంటిస్టులను గౌరవించడం, సైన్స్ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేయడం మన కనీస బాధ్యతగా తీసుకోవాలి.

భోజనం చేయాలంటే ముక్కు మూసుకోవాల్సిందే

మురుగు కూపంగా అన్నా క్యాంటీన్ పరిసరాలు

కాట్రేనికోన, నవంబర్ 10 పల్లె వెలుగు:- మండల కేంద్రమైన కాట్రేనికోనలోని అన్నా క్యాంటీన్ పరిసరాలు తీవ్ర అపరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. క్యాంటీన్ సమీపంలో చనిపోయిన కోళ్లు, రొయ్యల వ్యర్థాలతో పాటు భారీగా చెత్తను వేస్తున్నారు. దీనికి తోడు రాత్రి వేళల్లో కొందరు ఇక్కడే మల, మూత్ర విసర్జనలు చేస్తుండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. గతంలో కొందరు పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఇక్కడ చెత్త వేయడంతో, ఇప్పుడు ఇతరులు కూడా ఇక్కడే పారబోస్తున్నారని స్థానికులు తెలిపారు. అన్నా క్యాంటీన్‌లో టిఫిన్, భోజనం చేసే వారితో పాటు ఆ దారి గుండా వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి తక్షణమే స్పందించి, పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు



అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అవస్థలు



అనపర్తి, నవంబర్ 10 పల్లె వెలుగు:-ప్రభుత్వ ఆసుపత్రులకు కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నామని పాలకులు చెబుతున్నప్పటికీ, అనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం కనీస వసతులు కరువయ్యాయని రోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వచ్చిన పలువురు రోగులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రతిరోజూ వందలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం ఇక్కడికి వస్తుండగా, ప్రాథమిక వైద్య పరికరాలైన బీపీ మిషన్లు సైతం పనిచేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బీపీ పరీక్షలు చేయించుకోవడానికి వచ్చే వృద్ధులు, ఇతర రోగులకు మిషన్లు మొరాయించడం అత్యంత ఇబ్బందికరంగా మారింది. సంబంధిత వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు అప్పుడప్పుడైనా ఆసుపత్రిని సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోగులతో నేరుగా మాట్లాడి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వాటి పనితీరును స్వయంగా తనిఖీ చేయాలని కోరుతున్నారు. మూలనపడిన, పనిచేయని బీపీ మిషన్లకు తక్షణమే మరమ్మతులు చేయించడంతో పాటు, అవసరమైన కొత్త పరికరాలను త్వరితగతిన ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక ప్రభుత్వ ఆసుపత్రిపైనే ఆధారపడే నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని రోగులు కోరుతున్నారు

జెడ్పీటీసీ విజేత నల్లమిల్లి వీర్రెడ్డికి బొడ్డు

వెంకటరమణ చౌదరి అభినందనలు

రాజమహేంద్రవరం, నవంబర్ 10 పల్లె వెలుగు:- మండపేట మండల జెడ్పీటీసీగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఘన విజయం సాధించిన నల్లమిల్లి వీర్రెడ్డి మంగళవారం రాజమహేంద్రవరంలో రుడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నల్లమిల్లి వీర్రెడ్డి బొడ్డు వెంకటరమణ చౌదరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రజల ఆదరాభిమానాలతో భారీ మెజారిటీ సాధించి విజయం అందుకున్న వీర్రెడ్డిని బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేకంగా అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలని ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి ఆకాంక్షించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తూ ప్రజా ప్రతినిధిగా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ మండపేట మండల అభివృద్ధికి పాటుపడాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో నాయకులు చిర్ల రామన్న కాపు, కర్రి వీర, చిర్ల సాయిబాబు తదితరులు పాల్గొన్నారు



అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న అనుశ్రీ సత్యనారాయణ

రాజమహేంద్రవరం, నవంబర్ 10పల్లె వెలుగు:- స్థానిక జండా పంజా రోడ్డులో మంగళవారం వైభవంగా నిర్వహించిన స్వామి అయ్యప్ప పడి పూజ కార్యక్రమంలో అనుశ్రీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విరమల్ల సత్యనారాయణ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పవిత్ర పూజా కార్యక్రమానికి ఆయన హాజరై భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామి అయ్యప్ప భక్తులు ఎంతో నిష్టతో పడి పూజ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో కన్నెస్వాములు శబరిమల యాత్రకు వెళ్లి స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని విధాలా తగిన ఏర్పాట్లు చేయడంలో ఎప్పుడూ ముందుంటుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పవిత్రమైన పడి పూజ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతంగా, అదృష్టంగా భావిస్తున్నానని అనుశ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ భక్తిపూర్వక కార్యక్రమంలో జనసేన నాయకులు గెడ్డం నాగరాజు, విన్నవాసు, రొక్కం రాజేష్, గగన నాయుడు తదితరులు పాల్గొన్నారు



తాళ్లపూడి అన్నదేవరపేటలో పర్యటించిన తలారి వెంకట్రావు

తాళ్లపూడి, నవంబర్ 10పల్లె వెలుగు:- స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మంగళవారం తాళ్లపూడి, అన్నదేవరపేట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. తాళ్లపూడి ఎంపీటీసీ-1 అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన మైగాపుల ఆంజనేయులు, అలాగే అన్నదేవరపేట ఎంపీటీసీ-1 స్థానం నుండి పోటీ చేసి ఓడిపోయిన మేణ్ణి గణేష్‌లను ఆయన స్వయంగా కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అభ్యర్థులతో తలారి వెంకట్రావు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమితో ఏమాత్రం అధైర్య పడవద్దని వారికి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో ఎల్లప్పుడూ ప్రజలకు అండగా మనమే ఉంటూ వారికి నిరంతరం సేవ చేయాలని ఆయన భరోసా కల్పించారు. ఈ పర్యటన కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



సత్యదేవుని సన్నిధిలో జెడ్పీటీసీ తోట రవి

అన్నవరం, నవంబర్ 10పల్లె వెలుగు:- కిర్లంపూడి జెడ్పీటీసీగా అఖండ విజయం సాధించిన తోట రవి మంగళవారం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఆయన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. స్వామివారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న తోట రవికి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి శేష వస్త్రాలు కప్పి, చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తోట రవి మాట్లాడుతూ.. ఈ అఖండ విజయం సత్యదేవుని కృప, ప్రజల ఆశీర్వాదంతోనే దక్కిందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులు, కిర్లంపూడి ప్రజల నమ్మకమే తన బలం అని పేర్కొన్నారు. సత్యదేవుని సన్నిధిలో నిరంతరం ప్రజాసేవకు అంకితం కావాలని మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించి, ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని, ఎల్లప్పుడూ నిజాయితీ, పారదర్శకతతో పని చేస్తానని స్పష్టం చేశారు. తోట రవిపై సత్యదేవుని కృప ఎల్లప్పుడూ ఉండాలని, మండల అభివృద్ధిలో ఆయన మరింత ముందుకు సాగాలని ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, వీరవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు, టీడీపీ నాయకుడు గెడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు



జనాభా ప్రాతిపదికన మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

రాజమహేంద్రవరం, నవంబర్ 10 పల్లె వెలుగు:- స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిన్న సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల కేటాయింపులో జనాభా ప్రాతిపదికన మాదిగలకు ఏమాత్రం న్యాయం జరగడం లేదని, రాజకీయ అవకాశాలు కల్పించడంలో వివక్ష చూపకూడదని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో ఎస్సీ రిజర్వేషన్ల కేటాయింపులు సమగ్రంగా జరగలేదని చిన్న సుబ్బారావు అభిప్రాయపడ్డారు. ఎస్సీ జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాదిగలకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

వార్డుల రిజర్వేషన్లతో పాటు మున్సిపల్ పదవుల కేటాయింపులోనూ కచ్చితంగా సామాజిక న్యాయం పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రతిష్టాత్మకమైన రాజమహేంద్రవరం మేయర్ పదవిని ఈ దఫా మాదిగలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికల సమయంలోనే మాదిగల మద్దతు కోరడం కాకుండా, అధికారంలోకి వచ్చాక పదవులు, పార్టీ బాధ్యతల్లోనూ తమకు సముచిత స్థానం కల్పించాలని సూచించారు. మాదిగల జనాభా, సామాజిక పరిస్థితులు, రాజకీయ భాగస్వామ్యాన్ని పరిగణనలోకి తీసుకుని రాబోయే రిజర్వేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని చిన్న సుబ్బారావు కోరారు



తుఫాన్ బాధితులకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం

కొవ్వూరు, నవంబర్ 10 పల్లె వెలుగు:- ఇటీవల కురిసిన అర్నబ్ తుఫాన్ కారణంగా నష్టపోయి ప్రభావితమైన బాధితులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహాయ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కొవ్వూరు పట్టణంలోని యానాదుల కాలనీలో లబ్ధిదారులకు బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని, వారి అవసరాలను గుర్తించి తక్షణమే ఈ సహాయ కార్యక్రమాలు చేపడుతోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 1357 మంది మత్స్యకారులకు ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యంతో పాటు రూ.410 విలువైన నిత్యావసర సరుకుల కిట్‌ను పంపిణీ చేశారు. అదేవిధంగా, తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన సుమారు 151 మందికి ఒక్కొక్కరికి రూ.1000 ఆర్థిక సహాయంతో పాటు రూ.410 విలువైన నిత్యావసర సరుకుల కిట్‌ను అందజేశారు. ఈ సేవా కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమనీ రామకృష్ణ, సూర్యపని చిన్ని, ముత్యాల సాయి కుమారి, స్థానిక తహసీల్దార్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



ఆక్వాకల్చర్ ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు శిక్షణ



యానాం, నవంబర్ 10 పల్లె వెలుగు:- స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్ పరిశ్రమలో వ్యవస్థాపకత, ఉపాధి అవకాశాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె. శీలత, డాక్టర్ జె.జె. చంద్రశేఖర పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వరుగు భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ పారిశ్రామికవేత్త విష్ణువర్ధన్, యానాం మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దడాల గొంతెయ్యా హాజరై మాట్లాడారు. ఆక్వా రంగ వనరులను సద్వినియోగం చేసుకుని యువత స్వయం ఉపాధితో పాటు పరిశ్రమల స్థాపన దిశగా అడుగులు వేయాలని వారు సూచించారు. యానాం ఆక్వా రైతుల సంఘం అధ్యక్షుడు కొండమూరి భాస్కరరావు రైతుల సమస్యలు, పరిష్కారాలను వివరించారు. విషయ నిపుణులు సి. తాళూరి మధుసూదన్ (ఎస్.డి.ఎస్ ఆక్వా సొల్యూషన్స్, కాకినాడ), మధుసూదన్ రెడ్డి (శరణ్య అక్వాటెక్, కాకినాడ), డాక్టర్ ఆర్. రాజ్‌కుమార్ సింగ్ (సి.పి.ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) ఆక్వా రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వనామీ రొయ్యల సాగులో సమ్మర్ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన బీఎస్సీ జంతుశాస్త్రం తృతీయ సంవత్సరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాములకు అన్నదానం

కొయ్యలగూడెంలో, నవంబర్ 10 పల్లె వెలుగు:- అయ్యప్ప భక్తులకు, స్వాములకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో దిగ్విజయంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న 46 రోజుల పవిత్రమైన మండల దీక్షల కార్యక్రమంలో భాగంగా ఈ అన్నదానం ఏర్పాటు చేశారు. బేతా ఆంజనేయులు, ఆయన భార్య జయ దంపతులు తమ కుమారుడు బేతా స్వాతిక్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ బృహత్తర అన్నదాన కార్యక్రమానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందించి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అద్భుతమైన ఆర్థిక తోడ్పాటును అందించడం పట్ల స్థానికులు, భక్తులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ అన్నదాన ప్రక్రియ లాంఛనంగా మొదలైంది. ఈ పుణ్య కార్యక్రమంలో మండల దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములతో పాటు భారీ సంఖ్యలో భక్తులు, స్థానికులు విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని భక్తితో స్వీకరించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా నిర్వాహకులు అన్నదాన శిబిరంలో అన్ని రకాల సౌకర్యాలను పకడ్బందీగా కల్పించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి విశేషంగా సహకరించిన దాతల కుటుంబ సభ్యులపై ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని నిర్వాహకులు, తోటి స్వాములు ప్రత్యేకంగా ఆకాంక్షించారు. భారీగా తరలివచ్చిన భక్తులతో, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో గుడి ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని మారుమోగింది



విజేత హైస్కూల్‌లో ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం

తాళ్లపూడి, నవంబర్ 10 పల్లె వెలుగు:- స్థానిక విజేత హైస్కూల్‌లో మంగళవారం ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.వి.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలపై అవగాహన పెంచుకోవాలని, సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించి దైనందిన జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పలు నూతన సైన్స్ ఆవిష్కరణలను పరిచయం చేయడంతో పాటు, ప్రముఖ శాస్త్రవేత్తల చిత్రపటాలతో ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు

అంతర్జాతీయ జంప్ రోప్ పోటీలకు భార్గవ్ సూర్య ఎంపిక

తాళ్లపూడి, నవంబర్ 10 పల్లె వెలుగు:- క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని సీహెచ్ సుబ్బలక్ష్మి అన్నారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. తమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థి శంకారపు భార్గవ్ సూర్య జాతీయ స్థాయి జంప్ రోప్ పోటీలలో ద్వితీయ స్థానం సాధించి, అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భార్గవ్ సూర్యను షీల్డ్, దుస్సాలువ, బహుమతులతో ఘనంగా సత్కరించారు. అలాగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కేశవ, స్నేహ దీపికలకు సైతం బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుండుబోగుల పద్మ కుమారి, వ్యాయామ ఉపాధ్యాయిని ధనలక్ష్మి, ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, నవంబర్ 10పల్లె వెలుగు:- ఇటీవల కురిసిన భారీ వర్షాలు, తుఫాన్ ప్రభావంతో కొవ్వూరు పట్టణంలోని లేఅవుట్-3లో నీట మునిగిన ఇళ్లు, రోడ్లను కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వరద నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముంపు సమస్యల పరిష్కారానికి అవసరమైన తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, సూరపని చిన్ని, ముత్యాల సాయికుమారి, స్థానిక తహసీల్దార్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

టీకాలతో ఆరోగ్య రక్షణ - పరిశోధనలతో వ్యాధుల నిర్మూలన

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్. రాజు





రాజమహేంద్రవరం, నవంబర్ 10 పల్లె వెలుగు:- ప్రపంచ రోగనిరోధక టీకాల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.ఎస్. రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పరిశోధనల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అంటువ్యాధుల నివారణకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో మధుమేహం, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి అసంక్రమిత వ్యాధుల నివారణకు కూడా వాక్సిన్లు అభివృద్ధి చేసే దిశగా పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. శాస్త్రీయ ఆలోచన, నూతన ఆవిష్కరణల ద్వారా ప్రజారోగ్య రంగంలో వైద్యులు కీలక మార్పులు తీసుకురావాలని ఆయన సూచించారు. పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. మోహన్ చందన్ మాట్లాడుతూ, చిన్నారులకు పుట్టినప్పటి నుంచి నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించడం ద్వారా పోలియో, మీజిల్స్, డిఫ్తీరియా, కోరింత దగ్గు వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. పెడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఝాన్సీ పద్మ మాట్లాడుతూ, టీకాలు శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించి వ్యాధికారక క్రిములను ఎదుర్కొనే శక్తిని కల్పిస్తాయని, హెర్డ్ ఇమ్యూనిటీ సాధించడం వల్ల సమాజం మొత్తము రక్షించబడుతుందని వివరించారు. ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి డా. రమేష్ బాబు మాట్లాడుతూ, టీకాలు అంటువ్యాధుల మరణాలను తగ్గించడమే కాకుండా కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించి ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడతాయన్నారు. ఫార్మకాలజీ విభాగపు డా. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, టీకాల తయారీ, నాణ్యత నియంత్రణ, భద్రత తదితర అంశాల్లో ఔషధ శాస్త్ర పరిశోధనల ప్రాముఖ్యతను వివరిస్తూ అపోహలు వీడాలని కోరారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమం ద్వారా ప్రతి చిన్నారికి, గర్భిణీ స్త్రీకి ఉచితంగా టీకాలు అందించడం ప్రజారోగ్య రంగంలో గొప్ప విజయమని పేర్కొన్నారు. చర్మ క్యాన్సర్ వంటి వాటికి కూడా వాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయని, అలాంటి వాక్సిన్స్ కొత్త వ్యాధులకు కనిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనాటమీ విభాగపు డా. ప్రవీణ్ మాట్లాడుతూ, టీకాలు శరీర నిర్మాణ వ్యవస్థలపై వ్యాధుల ప్రభావాన్ని తగ్గిస్తాయని వివరిస్తూ, జీటీజీహెచ్ రాజమహేంద్రవరంలో ఏయే వయసుల వారికి వాక్సిన్స్ ఇస్తారో తెలియజేశారు. ఆప్తాల్మాలజీ విభాగాధిపతి డా. భరత్ జైన్ మాట్లాడుతూ, వైరల్ ఇన్ఫెక్షన్లు కంటి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటి నివారణలో టీకాలు కీలకమన్నారు. జాతీయ కార్యక్రమాల సమన్వయాధికారి డా. బి. శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, టీకాల షెడ్యూల్‌ను పాటించడం, అపోహలు దూరం చేయడం మనందరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు

జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ రేసులో కుర్ల రాజశేఖర్ రెడ్డి

రంపచోడవరం, నవంబర్ 10 పల్లె వెలుగు:- నూతనంగా ఏర్పాటైన పోలవరం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ పదవి రంపచోడవరం జెడ్పీటీసీగా గెలుపొందిన జనసేన పార్టీ యువ నాయకుడు కుర్ల రాజశేఖర్ రెడ్డికి వరించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. రంపచోడవరం ప్రధాన కేంద్రంగా శనివారం వెలువడిన జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికల ఫలితాల్లో మొత్తం పదకొండు జెడ్పీటీసీ స్థానాలకు గాను ఎన్డీయే కూటమి ఆధిక్యం ప్రదర్శించింది. ఇందులో టీడీపీ నాలుగు, బీజేపీ ఒకటి, జనసేన పార్టీ రెండు స్థానాలను గెలుచుకోగా, వైసీపీ నాలుగు జెడ్పీటీసీ స్థానాలను కైవసం చేసుకుంది. జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవి మహిళలకు రిజర్వ్ కావడంతో, అడ్డతీగల నుంచి జెడ్పీటీసీగా ఘన విజయం సాధించిన మాజీ శాసనసభ్యురాలు, సీనియర్ నాయకురాలు వంతల రాజేశ్వరికి చైర్మన్ పదవి దాదాపు ఖరారైనట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. కూటమి ధర్మంలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ పదవిని టీడీపీకి కాకుండా మిత్రపక్ష పార్టీలకు కేటాయించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో జనసేన పార్టీకి చెందిన కుర్ల రాజశేఖర్ రెడ్డికి వైస్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆ పార్టీ నాయకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. టీడీపీ తరఫున గెలిచిన నలుగురు జెడ్పీటీసీలలో ముగ్గురు మహిళలు కాగా, రాజావొమ్మంగి నుంచి గెలుపొందిన మఠం విజయ భాస్కర్ ఒక్కరే పురుషుడు. జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ పదవిని పురుషులకు కేటాయించాల్సి ఉండటంతో ఆయన కూడా ఈ పదవి రేసులో ఉన్నారు. అయితే, ఆయన సతీమణి శిరీష దేవి ఇప్పటికే రంపచోడవరం శాసనసభ్యురాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒకే కుటుంబానికి రెండు కీలక పదవులు ఇచ్చే అవకాశం తక్కువగా ఉన్నందున, జనసేన అభ్యర్థి కుర్ల రాజశేఖర్ రెడ్డికే వైస్ చైర్మన్ అయ్యేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రాజకీయాల్లోకి తొలిసారిగా అడుగుపెట్టిన యువకుడు, స్నేహశీలి అయిన కుర్ల రాజశేఖర్ రెడ్డి రంపచోడవరం ప్రధాన కేంద్రం నుంచి జెడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన రంపచోడవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు పిఆర్పి శ్రీనుతో కలిసి మన్యంలో జనసేన పార్టీ బలోపేతానికి, కూటమి విజయానికి విశేషంగా కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కానివాడ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కుర్ల రాజశేఖర్ రెడ్డి అత్యంత కీలక పాత్ర పోషించి అధిష్టానం దృష్టిని ఆకర్షించారు. ఈ రాజకీయ సమీకరణాలన్నీ ఆయనకు అనుకూలిస్తుండటంతో పోలవరం జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ పదవి కుర్ల రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందని స్థానిక ప్రజలు, జనసేన పార్టీ శ్రేణులు బలంగా విశ్వసిస్తున్నాయి



ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నవీన్ లను కలిసిన తోట రవి

కిర్లంపూడి, నవంబర్ 10పల్లె వెలుగు:- జెడ్పీటీసీగా అఖండ విజయం సాధించిన తోట రవి మంగళవారం జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌లను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తోట రవిని జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ తోట రవి మాట్లాడుతూ.. తనను భారీ మెజారిటీతో గెలిపించిన కిర్లంపూడి మండల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తనది కాదని, ప్రజలది, కూటమి పార్టీలదని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆశీస్సులు, సహకారంతో మండలంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో కిర్లంపూడి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు. విభేదాలు లేకుండా అందరినీ కలుపుకుని పోతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ మాట్లాడుతూ.. కిర్లంపూడి ప్రజలు కూటమిపై చూపిన ప్రేమ, నమ్మకం అద్భుతమని కొనియాడారు. తోట రవి విజయం కూటమి పాలనపై ప్రజలకున్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ గెలుపును బాధ్యతగా తీసుకుని మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని, జగ్గంపేట నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నవీన్ పేర్కొన్నారు. కిర్లంపూడి అభివృద్ధికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో అన్ని విధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ, వీరవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు గొల్లపల్లి సూరిబాబు, గెడ్డం సురేష్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు





అభివృద్ధి పనులపై సీఎం రంగస్వామి, మంత్రి మల్లాడి సమీక్ష

పుదుచ్చేరి, నవంబర్ 10పల్లె వెలుగు:- రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేసి మౌలిక వసతులు మెరుగుపరచడంపై మంగళవారం శాసనసభలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి, ప్రజాపనుల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. పుదుచ్చేరి, కారైకాల్, మాహే, యానాం ప్రాంతాల్లో తాగునీరు, డ్రైనేజీ పనుల వేగవంతం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నగర సుందరీకరణపై ప్రధానంగా చర్చించారు. ఎస్.ఏ.ఎస్.సి.ఐ పథకం నిధులను త్వరగా పొంది పనులకు సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా ప్రధాన రహదారులపై అలంకరణ దీపాలు, సెంటర్ మీడియన్లలో ఎస్.ఎస్ రైలింగ్స్ ఏర్పాటును వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఏడీబీ నిధులతో ప్రస్తుత డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ, కొత్త డ్రైనేజీ ప్రాంతాల గుర్తింపునకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పుదుచ్చేరిలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను ప్రాధాన్యతగా తీసుకుని జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సీఎం ఎన్. రంగస్వామి ఆదేశించారు. నిరంతరాయ, సురక్షిత తాగునీటి కోసం కొత్త వనరుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రజాపనుల శాఖ కార్యదర్శి ముత్తమ్మ, చీఫ్ ఇంజినీర్ విరసెల్వం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు



గోకవరం ఎంపీపీగా జనపురెడ్డి హిమశైలు సుబ్బారావు (బాబు)

-ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో త్వరలో ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ

గోకవరం, నవంబర్ 10 పల్లె వెలుగు:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండల పరిషత్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. మండలంలోని మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను 18 స్థానాలను కైవసం చేసుకుంది. జి కొత్తపల్లి ఎంపీటీసీ-1 స్థానం నుంచి పోటీ చేసిన జనపురెడ్డి హిమశైలు 526 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. దీంతో ఆమె గోకవరం ఎంపీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు. రాజకీయంగా విశేష అనుభవం... జనపురెడ్డి హిమశైలు, ఆమె భర్త జనపురెడ్డి హిమశైలు సుబ్బారావు (బాబు) ఇద్దరూ గతంలో జగ్గంపేట మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్లుగా పనిచేశారు. భార్యాభర్తలిద్దరూ ఈ పదవులు నిర్వహించడం విశేషం. అంతేకాకుండా జనపురెడ్డి బాబు 2002లో గోకవరం ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించి మన్ననలు పొందారు. గతంలో మండల పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం, స్థానిక రాజకీయాలపై ఉన్న అవగాహన ఆయనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారథ్యంలో కూటమి హవా... జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సారథ్యంలో గోకవరం మండలంలో కూటమి అభ్యర్థులు ఆధికృత చాటారు. మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను 18 స్థానాల్లో విజయం సాధించడం కూటమి బలాన్ని చాటింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో జనపురెడ్డి హిమశైలు త్వరలో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు


ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో జనపురెడ్డి హిమశైలు, సుబ్బారావు

ఎమ్మెల్యే నల్లమిల్లిని కలిసిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ విజేతలు

అనపర్తి, నవంబర్ 10 పల్లె వెలుగు:- ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ కూటమి అభ్యర్థులు మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నివాసానికి భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం అభ్యర్థులు తమ తమ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. విజేతలు పెద్ద ఎత్తున విచ్చేయడంతో ఎమ్మెల్యే నివాస ప్రాంగణం నాయకులు, కార్యకర్తల కోలాహలంతో పండుగ వాతావరణాన్ని తలపిస్తూ సందడిగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి కూటమి విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. తమ వద్దకు వచ్చిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు వారు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, గ్రామాల అభివృద్ధికి సమష్టిగా పాటుపడాలని ఈ సందర్భంగా నేతలు విజేతలకు సూచించారు



మండల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

జగ్గంపేట, నవంబర్ 10 పల్లె వెలుగు:- టీడీపీ కార్యాలయంలో మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్‌లను గండేపల్లి మండల విజేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండేపల్లి మండలం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీపీగా ఘన విజయం సాధించిన కందుల చిట్టిబాబు, వైస్ ఎంపీపీగా గెలుపొందిన శ్రీమంతుల నాగరత్నం అప్పన్న ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌లను ప్రత్యేకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలకు వారు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సత్కార కార్యక్రమం అనంతరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ విజేతలను ఉద్దేశించి మాట్లాడుతూ, గండేపల్లిలో మీ ఘన విజయం తెలుగుదేశం పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని కొనియాడారు. ప్రజలు మీపై ఎంతో నమ్మకం ఉంచి గెలిపించారని, వారి నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టుకోవాలని ఆయన సూచించారు. పదవీకాలాన్ని సద్వినియోగం చేసుకుని గండేపల్లి మండల సమగ్ర అభివృద్ధే మీ ప్రథమ లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి సత్వర పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ పూర్తి సహకారంతో మండలానికి విశేషంగా నిధులు తీసుకొచ్చి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో రాగంపేట సొసైటీ చైర్మన్ కందుల కొండయ్య చౌదరి, కందుల విజయ్, కందుల చౌదరి, కంటే సురేంద్ర, ఎంపీపీ కందుల చిట్టిబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అనపర్తి విద్యార్థిని కళ్యాణి ఎంపిక

అనపర్తి, నవంబర్ 10పల్లె వెలుగు:- తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఓల్డ్ టౌన్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని మల్లేశ్వరపు కళ్యాణి రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల హైజంప్ పోటీలకు ఎంపికైంది. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత ఈ వివరాలను వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే అర్హత సాధించి పాఠశాలకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం పట్ల ఆమె తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఎంతో చిన్న వయసులోనే క్రీడల్లో కళ్యాణి ఈ స్థాయి ప్రతిభ కనబరచడం పాఠశాలకు, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణమని పేర్కొంటూ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కళ్యాణికి నిరంతరం అత్యుత్తమ శిక్షణ అందిస్తూ, సరైన మార్గదర్శకత్వంతో ఆమెలోని క్రీడా ప్రతిభను వెలికితీసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు (పీడీ) కె. శివశంకర్‌ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె. సుజాత ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న అద్భుతమైన ప్రతిభను గుర్తించి నిరంతరం ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు మరెన్నో ఉన్నత విజయాలు సాధించవచ్చని ఆమె స్పష్టం చేశారు. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లోనూ కళ్యాణి అద్భుత క్రీడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తూర్పుగోదావరి జిల్లాకు మరింత మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ అద్భుత విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్.ఎం.సి చైర్మన్, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారిణి కళ్యాణికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Palleveluguneews9@gmail.com